


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 17-11-2019 | VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 60 పేజీలు : 8 వెల : 1 రూపాయి

18నుంచి పార్లమెంటు

## శీతాకాల సమావేశాలు

- సభా సమావేశాలు సక్రమంగా నిర్వహించాలి
- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా
- అఖిలపక్ష సమావేశానికి హాజరైన మోదీ



న్యూఢిల్లీ: లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. 18వ తేదీ సోమవారం నుంచి పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభం కానుండటంతో, సభా కార్యక్రమాలు సజావుగా సాగేందుకు అన్ని పార్టీలు సహకరించాలని కోరేందుకు ఈ అఖిల పక్ష సమావేశాన్ని ఓం బిర్లా ఏర్పాటు చేశారు. వివిధ పార్టీల నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు.

పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, లోక్‌సభలో కాంగ్రెస్ విపక్ష నేత రంజన్ చౌదరి, టీఎంసీ నేత సుధీప్ బందోపాధ్యాయ్, డీఎంకే ఎంపీ టీఆర్ బాలు, బీఎస్పీ నేత దినేష్ అలి, ఎల్‌జేపీ నేత చిరాగ్ పాశ్వాన్, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సైతం అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్నారు. కాగా, ప్రహ్లాద్ జోషి సైతం ఆదివారం అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ 13 వరకూ జరుగనున్నాయి.

మతపరమైన విద్వేషాలు

## రెచ్చగొట్టొద్దు

- బాబు తీరుపై ఆగ్రహజ్వాలలు
- మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్
- శాసనసభ్యుడు మల్లాది విష్ణు



అమరావతిః పారదర్శకమైన పాలన అందిస్తున్న వైయస్ జగన్‌ను ఎదుర్కోనే అవకాశం లేకపోవడంతో మతపరమైన అంశాలను తీసుకుని బురదచల్లే కార్యక్రమాలు చేపట్టారు. ఇటీవల కాలంలో మతప్రాతిపదికన విమర్శలకు దిగుతున్నారు. వైయస్ జగన్ మొదటి అసెంబ్లీ సెషన్లోనే నవరత్నాలలో బాగంగా 19 చట్టాలు తెచ్చారు. ఇతర రాష్ట్రాలు సైతం మన పథకాలను ఆదర్శంగా తీసుకుంటున్నారని శ్రీనివాస్ అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు జగన్‌పై విమర్శలు చేస్తూ మతపరమైన అంశాలను లేవనెత్తుతున్నారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టడానికి కుట్ర చేస్తున్నారని విమర్శించారు. బ్రిటీష్ వాళ్లు విభజించు.. పాలించు అనే విధంగా చంద్రబాబు అదే వైఖరిని అవలంభిస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు ఇసుక దీక్ష చేశారు. ఆ దీక్షకు 23 మంది ఎమ్మెల్యేలలో 15 మంది నీకు మద్ధతు ఇవ్వలేదన్నారు. రాజ్యసభలో టీడీపీకి ఎంపీలలో ముగ్గుర్ని బిజేపిలో విలీనం చేశారు. మిగిలిన ఎంపీలు కూడా బిజేపిలో త్వరలో చేరేఅవకాశం ఉందన్నారు. చంద్రబాబుపై కేసులు, ఐదేళ్లలో దోపిడీని కప్పిపుచ్చుకునే పనిలో భాగంగా తెలుగుదేశం పార్టీని బిజేపిలో విలీనం చేయడానికి చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. జగన్‌పై మతపరమైన ఆరోపణలు చేయడం ద్వారా బిజేపికి దగ్గరవుదామని చంద్రబాబు ప్రయత్నాలు చూస్తే బాధ వేస్తోందన్నారు. సోషల్ మీడియాలో సైతం చాలావరకు అవాస్తవాలు చేరవేస్తున్నారని విమర్శించారు. ఇటీవల కాలంలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు చూస్తే తిరుమల కొండపై శిలువ, ఆర్టీసి టిక్కెట్ల వెనక అన్యమత ప్రచారం, జగన్ గంగానదిలో మునిగి మోసం చేశారని చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్ తిరుమల ప్రసాదం స్వీకరిస్తారో లేదో అని పవన్

టీమిండియా

## మరో బిగ్ విక్టరీ

- బంగ్లాదేశ్‌పై సునాయాస విజయం
- మూడోసారి హ్యాట్రిక్..



వార్త 8వ పేజీలో..

*టీమిండియా ప్రత్యర్థి మారినా ఫలితంలో మాత్రం తేడా ఉండటం లేదు. ఐసీసీ టెస్టు చాంపియన్‌షిప్ ఆరంభమైన తర్వాత వెస్టిండీస్, దక్షిణాఫ్రికాలను క్లీన్‌స్వీప్ చేసిన భారత జట్టు.. బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ ఆరంభపు టెస్టులో భారీ విజయం సాధించి శుభారంభం చేసింది. బంగ్లాతో తొలి టెస్టులో టీమిండియా ఇన్నింగ్స్ 130 పరుగుల తేడాతో జయభేరీ మోగించింది. బంగ్లాదేశ్‌ను రెండో ఇన్నింగ్స్‌లో 213 పరుగులకే ఆలౌట్ చేసి భారీ విజయాన్ని అందుకుంది.*

## రంజన్ గొగోయ్‌కు జడ్ ప్లస్ కొనసాగింపు



న్యూఢిల్లీ : భారత ప్రధాన న్యాయమూర్తిగా రంజన్ గొగోయ్ పదవీ విరమణ చేసినా, ప్రస్తుత మున్న జడ్ ప్లస్ సెక్యూరిటీ యథాతథంగా కొనసాగుతుందని కేంద్రం ప్రకటించింది. అత్యంత కీలకమైన అయోధ్య తీర్పును వెలువరించిన సమయంలో కేంద్ర ప్రభుత్వం అప్పటి రక్షణ అవసరాల దృష్ట్యా సీజే గొగోయ్‌తో పాటు మరో నలుగురు న్యాయమూర్తులకు అత్యున్నతమైన జడ్‌ప్లస్ సెక్యూరిటీని కల్పించింది. ఇప్పటికే గౌహతిలోని గొగోయ్ పూర్వీకుల ఇంటితో పాటు మరో ఇంటికి కూడా పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లను చేసి, తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సీజే గొగోయ్‌కు జడ్‌ప్లస్ సెక్యూరిటీ కొనసాగుతుందని కేంద్ర హోంశాఖ నుంచి తమకు స్పష్టమైన ఆదేశాలు అందాయని అస్సాం పోలీసులు తెలిపారు. పదవీ విరమణ పొందిన తర్వాత

తరువాయి 2లో..

## పద్ధతి ప్రకారమే ఇసుక పంపిణీ

- పేదవాడి సంక్షేమమే వై.యస్ఆర్ కోరిక
- కళ్లేపల్లి ఇసుక రీచ్‌ను ప్రారంభించిన రాష్ట్ర రహదారులు, భవనాల శాఖా మంత్రి క్రిష్ణ దాస్



శ్రీకాకుళం: ప్రజలకు అందుబాటులో ఇసుకను ఉంచడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖా మంత్రి ధర్మాన క్రిష్ణ దాస్ అన్నారు. శ్రీకాకుళం మండలం కళ్ళేపల్లి గ్రామం వద్ద నాగావళి తీరంలో శనివారం ఇసుక రీచ్ మరియు స్టాక్ పాయింట్‌ను రాష్ట్ర రహదారులు, భవనాల శాఖా మంత్రి క్రిష్ణ దాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పద్దతి ప్రకారం వ్యవహారాలు జరగాలనేది ముఖ్యమంత్రి నిర్ణయమన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం ఉండాలని, పారదర్శక పాలనను జగన్ అందిస్తున్నారని మంత్రి అన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో ప్రజల నుండి తెలుసుకున్న సమస్యలను పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని పేర్కొన్నారు. పేదవాడి సంక్షేమమే వై.యస్ఆర్ కోరిక కాగా అందుకు అనుగుణంగా అమ్మ ఒడి, రైతు

తరువాయి 2లో..

## డిసెంబర్ 13న ఏయూ పూర్వవిద్యార్థుల సమ్మేళనం

- ముఖ్య అతిథిగా సీఎం జగన్ మోహన్ రెడ్డి
- విశిష్ట అతిథిగా టెక్ మహేంద్ర సిఈఓ సి.పి గుర్నాని
- అపూసలో సభ్యులుగా చేరండి
- వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వవిద్యార్థుల సంఘం వార్షిక సమావేశం డిసెంబర్ 13వ తేదీన నిర్వహించనున్నట్లు వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం ఏయూ సెనేట్ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కావడానికి సంసిద్ధత వ్యక్తం చేశారన్నారు. విశిష్ట అతిథిగా టెక్ మహేంద్ర సంస్థ సిఈఓ-ఎండీ సి.పి గుర్నాని హాజరవుతున్నారన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ప్రారంభం అయిన నాటి నుంచి వర్సిటీకి అనుబంధంగా ఉన్న కళాశాలల్లో చదివిన విద్యార్థులు సైతం ఏయూ పూర్వవిద్యార్థులుగా చేరవచ్చునన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిధిలో పనిచేసిన ఆంధ్రామెడికల్ కళాశాల, రంగరాయ మెడికల్ కళాశాల, గుంటూరు మెడికల్ కళాశాల, గీతం ఇంజనీరింగ్ కళాశాల, సి.ఆర్ రెడ్డి కళాశాల, ఎస్ఆర్‌కెఆర్ కళాశాల, ఏయూ దూరవిద్య కేంద్రం నుంచి విద్యను అభ్యశించిన వారు

తరువాయి 2లో..

విలువలు కలిగిన

## నాయకుడు జగన్

- బాబువి వెన్నుపోటు రాజకీయాలు
- పౌర సరఫరాల శాఖమంత్రి కొడాలి నాని



తాడేపల్లి : విలువలు కలిగిన నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఆయన నాయకత్వం చూసే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారు. వైఎస్ జగన్ చిటికెస్తే చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా కూడా గల్లంతే. ఫిరాయింపులను ప్రోత్సహించింది చంద్రబాబు నాయుడే. 23మంది వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేలను సంతలో పశువుల్లా కొన్నారు. అందులో నలుగురికి మంత్రి పదవులు కూడా ఇచ్చారు. చంద్రబాబు.. పిల్లనిచ్చిన మామ ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన సొంతంగా పార్టీ పెడితే డిపాజిట్లు కూడా వచ్చేవి కావు అని పౌర సరఫరాల శాఖమంత్రి కొడాలి నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

కోర్టు ఉత్తర్వులతో వస్తే

## తప్పక భద్రత కల్పిస్తాం



శబరిమలః మహిళలను పోలీసులు తిప్పిపంపారు. శబరిమలలో పది నుంచి 50 సంవత్సరాల లోపు మహిళలు ప్రవేశించవచ్చని, పూజలు నిర్వహించవచ్చని సుప్రీం కోర్టు ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆలయం వద్ద ఎలాంటి ఘర్షణలు చోటుచేసుకోకుండా పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. ఆలయ పరిసరాల్లో పదివేల మంది పోలీసులను నియమించారు. కాగా శబరిమలను సందర్శించాలనే మహిళలు కోర్టు ఉత్తర్వులతో వస్తే భద్రత కల్పిస్తామని కేరళ దేవాదాయ మంత్రి కదకంపల్లి సురేంద్రన్ స్పష్టం చేశారు. శబరిమల ఆలయం ఆందోళనలు చేపట్టే ప్రాంతం కాదు.. తృప్తి దేశాయ్ వంటి సామాజిక కార్యకర్తలు తమ బలప్రదర్శన చేసే స్థలం కాదని చెప్పారు. ఏమైనా మహిళా భక్తులు కోర్టు ఉత్తర్వులతో రావాలని సూచించారు. మీడియా ప్రతినిధులు సైతం సంయమనం పాటించాలని, సంచలనం కోసం ప్రయత్నించే వ్యక్తులు, నేతల

తరువాయి 2లో..



## కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకున్న

# శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి

- ఉమ్మడి మెదక్ జిల్లాలో విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి హిందూ ధర్మ ప్రచారయాత్ర
- స్వామిజీకి ఘనస్వాగతం పలికిన ఆలయ అర్చకులు, అధికారులు
- మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు చేసిన స్వామిజీ
- సీఎం కేసీఆర్ స్వగ్రామం చింతమడకను సందర్శించిన శ్రీ స్వాత్మానందేంద్ర
- గ్రామస్థులతో జరిగిన ఆత్మీయ సమావేశంలో అనుగ్రహభాషణం చేసిన స్వామివారు



మెదక్ ( తెలంగాణ ) : విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి శ్రీ శ్రీ శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామవారి హిందూ ధర్మ ప్రచారయాత్ర ఉమ్మడి మెదక్ జిల్లాలో దిగ్విజయవంతంగా కొనసాగుతోంది. ధర్మ ప్రచారయాత్రలో భాగంగా నవంబర్ 16, శనివారం నాడు కొమురవెల్లి మల్లన్నస్వామిని శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన స్వామివారికి అర్చకులు, అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. మల్లన్న స్వామికి శ్రీ స్వాత్మానందేంద్ర స్వయంగా పూజలు చేశారు. తొలిసారి కొమురవెల్లికి విచ్చేసి స్వామివారికి ఆలయ అధికారులు, అర్చకులు పండ్లు, ఫలహారాలు సమర్పించి ఘనంగా సత్కరించారు. తదనంతరం స్వామివారు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శ్రీ స్వాత్మానందేంద్ర మాట్లాడుతూ..గురువర్యులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామివారి ఆశీస్సులతో హిందూ ధర్మ పరిరక్షణ నిమిత్తం దేశమంతటా ధర్మ ప్రచారయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా ఎన్నో చారిత్రక, మహిమాన్విత ఆలయాలకు ప్రసిద్ధి చెందిన తెలంగాణ నుంచి ధర్మ ప్రచారయాత్ర ప్రారంభించినట్లు స్వామిజీ తెలిపారు.

ఇప్పటివరకు ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్ జిల్లాలలో దాదాపు 5000 కి.మీ. మేర యాత్ర పూర్తిచేసినట్లు శ్రీ స్వాత్మానందేంద్ర పేర్కొన్నారు. సాక్షాత్తు పరమశివుడు మల్లన్నస్వామిగా కొలువైన కొమురవెల్లిని దర్శించుకోవడం తనకు ఆనందంగా ఉందని స్వామిజీ అన్నారు.

ఈ నెల 18 వరకు ఉమ్మడి మెదక్ జిల్లాలో హిందూ ధర్మ ప్రచారయాత్ర సాగుతుందని స్వామిజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండు శ్రీను, ఆకుల శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమాచార్య, స్వామివారి హిందూ ధర్మ ప్రచారయాత్ర తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త, దరువు ఎండీ సీహెచ్ కరణ్ రెడ్డి, స్వామి వారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## పరిశరాల శుభ్రత అందరి బాధ్యత ...

### అపార్ట్ మెంట్ , హోటల్స్ యజమానులు వేస్ట్ కంపోస్ట్ యంత్రాలు వినియోగించాలి ...

### స్వచ్ఛ బారత్ ర్యాలీ లో జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ పి.సింహచలం ....




కంచరపాలెం : పరిశరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ పి.సింహచలం విజ్ఞప్తి చేసారు . ఈమేరకు జీవీఎంసీ 40 వ వార్డు పరిది మర్రిపాలెం , జ్యోతి నగర్ తదితర ప్రాంతల్లో శనివారం ఉదయం స్వచ్ఛ బారత్ ర్యాలీ నిర్వహించిన ఆయన పారిశుధ్య పనితీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ అపార్ట్ మెంట్, హోటల్స్ యజమానులు వేస్ట్ కంపోస్ట్ యంత్రాలు వినియో గించాలని అన్నారు. ఎప్పటికప్పుడు ఇంట్లో వినియో గించిన వ్యర్థాలు పారిశుధ్య కార్మికులకు అందజేయాలని వివరించారు . అదేవిదంగా ప్రజలు స్వచందంగా ప్లాస్టిక్ వినియోగం మానుకొని గుడ్డ సంచులను వినియోగించాలని కోరారు . వ్యాపారస్తులు ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తున్నట్లు తన దృష్టికి వస్తె కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు . జోన్ పరంగా ఎటువంటి పారిశుధ్య సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సుచించారు. ప్రజలు స్వచ్ఛ బారత్ లో బాగస్వాములు కావలని ఈసందర్బంగా ఆయన పిలుపు నిచ్చారు . కార్యక్రమంలో వైసీపీ 40 వ వార్డు అద్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి , వార్డు శానిటరీ ఇనస్పెక్టర్ రమణ సిబ్బంది తో పాటుగా స్థానికులు పాల్గున్నారు.

## అంభేరుపురంలో ఘనంగా గౌరీపరమేశ్వరుల అనుపు ఉత్సవం

చోడవరం : మండలంలోని అంభేరుపురం గ్రామంలో గౌరీపరమేశ్వరుల అనుపు ఉత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవం సందర్భంగా గౌరీపరమేశ్వరులకు ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## వార్డు వాలంటరీల ఎంపిక ప్రారంభం



మధురవాడ : మహా విశాఖ జోన్1 పరిధిలో ఉన్న 1ను శీడి 5వార్డుల వరకు కాలిగా వున్న వాలంటరీ పోస్టులకు గాను రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు మేరకు శనివారం జోన్ 1కార్యాలయం వద్ద ఇంటర్యూలను ప్రారంభించారు. ఈసందర్భంగా జోన్ 1ప్రత్యేకఅధికారిగా ఇఇ జి. మోహనరావు ఇంటర్వ్యూలు జరుగుతున్న పద్ధతిని పరిశీలించారు. జోన్ 1పరిధి లో ఐదు వార్డులకు గాను 591వాలంటరీ పోస్టలు ఉండగా 1944అభ్యర్థులు ఆన్లైన్ లో దరకాస్తు చేసుకున్నారు. 5వార్డుల ఇంటర్వ్యూలు చేయడానికి 5బృందాలను నియమించారు. వాలంటరీ ఇంటర్వ్యూలు కు అబ్యర్దులకు ముందుగా ఎటువంటి సమాచారం లేకపోవడంతో అభ్యర్థులు ఇంటర్వ్యూ లకు వెళ్ళాలా వద్దా అన్న విషయం తెలియక ఇబ్బంందు లకు గురి కావాల్సి వచ్చిందని పలువురు ఇంటర్వ్యూ లకు వచ్చిన అభ్యర్థు లు అంటున్నారు తెలిపారు.

ఈ ఇంటర్వ్యూ లు నేటి నుశీడి గురువారం వరకు జగనున్నట్లు జి మోహనరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ 1ఏసీపీ హరిదాసు, జోన్ 1ఈఈ నరిసింహమూర్తి, డి ఈ శ్రీనివాస్, జోన్ 1ఆర్ ఓ అప్పల నాయుడు, ఆర్ఐ శోభన్, జోన్ 1 టిపిఓ లు నిర్మల యెచన, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎపిఆర్పిఎ నిరసన సభ




విశాఖపట్నం : ఎపిఆర్పిఎ (ఆలిండియా పెన్షనర్స్&రిటైర్డ్ పెర్చన్స్ అసోషియేషన్) విశాఖ సిటి కమిటీ ఆధ్వర్యాన ఇపిఎఫ్-95 పెన్షన్ ప్రారంభం అయి నేటికి 24 సంవత్సరములు (16-11-1995) నిరసన దినంగా పాటించారు. సిఐటియు జగదాంబ ఆఫీస్‌లో సభ నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి జగదాంబ జంక్షన్ వరకు ఊరేగింపు చేసి జగదాంబ జంక్షన్ వద్ద ఇపిఎఫ్-95 వైఖరికి నిరసనగా నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో సుమారు పెన్షనర్లు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## డిసెంబర్ 13న ఏయూ పూర్వవిద్యార్థుల సమ్మేళనం

సైతం ఏయూ పూర్వవిద్యార్థుల సంఘంలో సభ్యులుగా చేరానల్నరు.

వర్సిటీ పూర్వవిద్యార్థుల సంఘం వెబ్‌సైట్ www.andhrauniversityalumni.com లో సత్వరం తమ వివరాలు నమోదు చేసి సభ్యత్వం స్వీకరించాలన్నారు. త్వరలో విదేశాలలో సైతం ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం శాఖలను ప్రారంభించడం జరుగుతుందన్నారు.

ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం అద్యక్షులు ఏయూ పూర్వ ఉపకులపతి ఆచార్య బీల సత్యనారాయణ మాట్లాడుతూ వర్సిటీ పూర్వవిద్యార్థుల సంఘం సభ్యుల సంఖ్యను గణనీయంగా పెంపుదల చేయడం జరుగుతోందన్నారు. దీనిని ప్రసార మాధ్యమాల సహకారం ఎంతో అవసరమన్నారు.

విసృతంగా విరాళాలు...

ఆంధ్రవిశ్వవిద్యాలయానికి విస్తృతంగా విరాళాలు అందించడానికి దాతలు, పూర్వవిద్యార్థులు ముందుకు వస్తున్నారన్నారు. డిసెంబర్ 13న సాయంత్రం 4 గంటలకు జరిగే పూర్వవిద్యార్థుల సమావేశంలో వీటిని ప్రారంభించడం జరుగుతుందన్నారు. పూర్వవిద్యార్థుల సంఘం వ్యవస్థాపక చైర్మన్ గ్రంధి మల్లికార్జున రావు(జిఎంఆర్) ఇంజనీరింగ్ విద్యార్థులకోసం ప్రత్యేంకగా 45 గదులలో హాస్టల్ సముదాయాన్ని నిర్మించి ఇవ్వనున్నారన్నారు. లవ్ అండ్ కేర్ సంస్థ నిర్వాహకులు ఏసుపాదం వందమంది విద్యార్థులకు ఉపయుక్తంగా రీడింగ్‌రూమ్‌ను నిర్మించడానికిముందుకు వచ్చారన్నారు. వీటికి డిసెంబర్ 13న శంకుస్థాపన చేస్తామన్నారు.

మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు...

దివ్యాంగ విద్యార్థులకు ప్రత్యేకంగా హాస్టల్ సముదాయం, మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రత్యేక హాస్టల్ సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే వర్సిటీలో అనేక సంస్కరణలు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే పరీక్షల విభాగాన్ని ప్రక్షాళన చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో 25 రోజుల్లోనే పరీక్షల ఫలితాలను అందిస్తామన్నారు. వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్ స్థాయిలో అన్ని సమస్యలు పరిష్కారం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, మీడియా రిలేషన్స్ డీన్ ఆచార్య పి.బాబి వర్ధన్, ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం కార్యదర్శి ఆచార్య మోహన వెంకట రామ్, జాయింట్ సెక్రటరీ ఆచార్య కుమార్ రాజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థుల సంఘం వార్షిక సమావేశం లోగో వేవ్స్ 2019ను వీసీ ఆవిష్కరించారు.

## పద్ధతి ప్రకారమే ఇసుక పంపిణీ

భరోసా, ఆరోగ్య శ్రీ వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు చేస్తూ మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వై.యస్.ఆర్ తనయుడు జగన్ అమలు చేస్తున్నారని చెప్పారు. ఆరోగ్య శ్రీ ద్వారా పేదవాడు కార్పొరేట్ వైద్యానికి చేరువ కావాలని ఇతర రాష్ట్రాల్లో సైతం మంచి వైద్య పొందాలని 130 ఆసుపత్రులను చేర్చారని చెప్పారు. అమ్మ ఒడి కార్యక్రమం క్రింద రూ.15 వేలు అందించడం జరుగుతుందని ఆ మొత్తంలో కొంత మొత్తాన్ని పాఠశాల అభివృద్ధికి విరాళాలు అందించవచ్చని సూచించారు. నాలుగు నెలలలో 4 లక్షల ఉద్యోగాలు అవినీతి రహితంగా భర్తీ చేయడం జరిగిందని గుర్తు చేసారు. ఇసుక అక్రమ రవాణాలో నా పాత్ర ఉందంటే పదవీకి రాజీనామా చేయుటకు సిద్ధంగా ఉన్నామని మంత్రి ప్రకటించారు. మానవీయత గల ముఖ్యమంత్రి జగన్ అని పాలకులం కాదు సేవకులం అనే వ్యక్తి అని అన్నారు. పేదలకు ఇంగ్లీషు విద్య కల్పిస్తే మంచి అవకాశాలు ఉంటాయని ఇంగ్లీషు మీడియంను ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. అధిక సంఖ్యలో ఇంగ్లీషు మీడియంలో చదువుతున్నారని చెప్పారు. తెలుగు భాషను వద్దు అనలేదని దానిని విధిగా నేర్చుకోవలసిందేనని చెప్పారు. అనవసర రాద్ధాంతం అవసరం లేదని స్పష్టం చేసారు. జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ జిల్లాలో 18 రీచ్ లు, 6 ఇసుక నిలువ కేంద్రాలు ప్రారంభించామన్నారు. టెక్కలి లో ఒక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసామని చెప్పారు. నియోజకవర్గాల వారీగా 4.50 టన్నులకు (ఒక ట్రాక్టర్) ధరలను నిర్ణయించామని తెలిపారు. జిల్లా కోసం ప్రత్యేకంగా పర్లాం రీచ్ ను కేటాయించామని తెలిపారు. జిల్లాలో రోజుకు 10 వేల టన్నుల ఇసుకను తవ్వడం జరుగుతోందని పేర్కొంటూ రాష్ట్రంలో 10 శాతం మన జిల్లాలోనే తవ్వకాలు జరుగుతున్నాయని చెప్పారు. గనుల శాఖ ఉపసంచాలకులు ఎస్ కె వి సత్యనారాయణ మాట్లాడుతూ టన్నుకు రూ.375 ధరను నిర్ణయించామన్నారు. ఇసుక కావలసిన వారు ఏపిఎండిసి పేరున చలాను తీయాలని అన్నారు. ఇసు రీచ్ ల వలన స్థానికులకు ఉపాధి కలుగుతుందని, ట్రాక్టర్లకు ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎంవి రమణ, తహశీల్దార్ ఐ టి కుమార్, స్థానిక నాయకులు ఎచ్చెర్ల సూరిబాబు, గొండు కృష్ణ మూర్తి, గొండు రఘురాం, మూకళ్ల తాత బాబు, రీచ్ నిర్వాహకులు వి.వి.రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మతపరమైన విద్వేషాల రెచ్చగొట్టొద్దు

కల్యాణ్ ఆరోపించడం, భవాని ఐలెండ్‌లో తెలుగుతల్లి విగ్రహానికి మేరిమాత చిత్రం, అన్నవరంలో అన్యమతప్రచారం, శ్రీశైలంలో అన్యమత ఉద్యోగులు, గుంటూరులో దుర్గగుడి కూల్చివేత తదితర అంశాలపై ఎందుకు మాట్లాడలేదని సవాల్ విసిరారు. ప్రతిపక్షాలకు సవాల్ చేస్తున్న మీరు ఈ అంశాలపై చర్చకు వస్తానంటే నేను సిద్ధంగా ఉన్నానని అన్నారు. కొన్ని వాస్తవాలు ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం ఉందని, తిరుమలలో శిలువ అని సోషల్ మీడియాలో చూశారు. ఇది సోలార్ ప్యానల్ దీనిని పట్టుకుని జగన్ గారు రాగానే తిరుమల కొండపై శిలువ పెట్టారని ఆరోపణ చేయడం చంద్రబాబు అవివేకాకి నిదర్శనమన్నారు. 40 ఇయర్స్ ఇండస్ట్రీ చంద్రబాబు, సినినటుడు పవన్ కల్యాణ్ కావచ్చు. ఎవరు వచ్చినా నిరూపిస్తాం అది శిలువ కాదని, సోలార్ ప్యానల్ అని మీకు అర్థం అవుతుందని అన్నారు. భవాని ఐలెండ్‌లో తెలుగుతల్లికి అవమానం జరిగేలా నిర్మాణాలు పెట్టారని బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు కన్నాలక్ష్మీనారాయణ తెగ బాధపడుతున్నారు. వాస్తవానికి అది బిజేపి భాగస్వామిగా ఉన్నప్పుడు చంద్రబాబు హయాంలో నిర్మించిన తోరణం. అక్కడ ఉన్న చిత్రాలను గురించి మతం రంగు పులిమి ప్రచారం చేస్తున్నారన్నారు. ఛానల్స్ కూడా ప్రసారం చేసే సమయంలో వాస్తవాలు తెలుసుకుంటే బాగుంటుంది. ఐటెం ఉంది కదా అని రేటింగ్ వస్తుంది కదా అని ప్రసారం చేస్తే అది పద్ధతి కాదు. ఎందుకంటే తెలుగుతల్లిని ఈవిధంగా చూశామా? మన తెలుగుతల్లిని మనమే అవమానించుకుంటున్నామా? ఇది టూరిజంకు సంబంధించి భవాని ఐలెండ్‌లో చంద్రబాబు పరిపాలనలో నిర్మించబడింది కదా. దీనిపై జగన్ రాగానే తెలుగుతల్లి తలపై మేరీ మాతను పెట్టారని అసత్య ప్రచారం సాగిస్తున్నారన్నారు. బస్ టిక్కెట్లపై అన్యమతప్రచారం సాగించారనడం బాధాకరమన్నారు. ఈ టిక్కెట్లు ఎప్పుడు ముద్రించారు. టిడిపి హయాంలో ముద్రించినవి కాదా!? పవిత్ర హజ్ యాత్ర ప్రచారం కోసం వాటిని టిక్కెట్ల వెనక ముద్రించారు. ఇలాంటి ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై బురదచల్లేలా చేస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం తప్పదన్నారు.

## కోర్టు ఉత్తర్వులతో వస్తే తప్పక భద్రత కల్పిస్తాం

అత్యుత్సాహానికి సహకరించరాదని స్పష్టం చేశారు. కాగా శతాబ్ధాల తరబడి రుతుక్రమం పాటించే మహిళలను శబరిమల ఆలయానికి అనుమతించని నిబంధనలను బేఖాతరు చేస్తూ సుప్రీం తీర్పు నేపథ్యంలో గత ఏడాది పూణేకు చెందిన మహిళా హక్కుల కార్యకర్త తృప్తి దేశాయ్ శబరిమలలో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. మరోవైపు నవంబర్ 20 తర్వాత తనకు ప్రభుత్వం భద్రత కల్పించకపోయినా శబరిమల సందర్శిస్తానని తృప్తి దేశాయ్ స్పష్టం చేశారు. తమకు భద్రత కల్పించాలని కేరళ ప్రభుత్వాన్ని కోరతానని, ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా దర్శనం కోసం తాను శబరిమల వెళ్లితీరతానని ఆమె చెప్పారు. మరోవైపు సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో శబరిమల ఆలయంలోకి యువతుల ప్రవేశం గురించి తాము న్యాయ సలహాను తీసుకుంటామని ట్రావన్‌కోర్ దేవసం బోర్డు అధ్యక్షుడు ఎన్ వాసు వెల్లడించారు.

## రంజన్ గొగోయ్‌కు జడ్ ప్లస్ కొనసాగింపు

ఆయన ఉండబోయే గౌహతి ఇంటికి పూర్తి రక్షణ ఏర్పాట్లను చేశామని పోలీసులు ప్రకటించారు. గొగోయ్ తన పదవీ విరమణ తర్వాత అసోంలోనే ఉండబోతున్నారు. ఈనెల 17న సీజే రంజన్ గొగోయ్ పదవీ విరమణ చేస్తున్న విషయం విదితమే.

## ఈనెల 30వరకు టైరు పరిరక్షణ పక్షోత్సవాలు




విశాఖపట్నం: ఏపీఎస్ ఆర్టీసీలో ఈనెల 16నుండి 30వ తేదీ వరకు ఇంధన పొదుపు మరియు టైరు మన్నిక పక్షోత్సవాలు జరపుకొనుటకు నిర్ణయించడమైనది. దీని ముఖ్య ఉద్ధేశ్యం డిపోలలో అన్ని గేరేజీ సిబ్బంది, డ్రైవర్లు మంచి అల వాట్లు పాటించి ఇంధనం పొదుపు చేయాలని, దీనినుండి ఖర్చు తగ్గించాలని, 40 కోట్ల ఆదాయం ఏపీఎస్ఆర్టీలో తగ్గించాలని, టైర్లకు 10 కోట్ల వరకు తగ్గించాలని కోరడమైనది. డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజీనర్ బి.అప్పల నాయుడు వివిధ డిపోలలో గేటు మీటింగులు నిర్వహించడమైనది. ఇందులో డిఎం గంగాధర్, అరుణకుమారి, ఏపీఎస్ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



శ్రీ హరిహరాత్మజ అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాటిచెట్లపాలెం రైల్వే క్వార్టర్స్ నుండి దొండపర్తి దరి వైర్లెస్ కొలని కోదండ రామాలయం వరకు అయ్యప్ప కలశాలతో ఊరేగింపు శనివారం ఉదయం జరిగినది .కంచుమూర్తి వెంకటరమణ మూర్తి గురుస్వామి పర్యవేక్షణలో అత్యంత భక్తితో ఈ ఉరేగింపు సాగింది .అయ్యప్ప శరణఘోషతో భక్తులు పారవశ్యం చెందారు .

# దళిత వ్యతిరేక చర్యలపై పోరాటం



విశాఖపట్నం: మాలమహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధిగా మాదాసు చారేంద్రను నియమించడం జరిగింది జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకపు ఉత్తర్వులను జాతీయ గౌరవ అధ్యక్షుడు వడ్లమూరీ కృష్ణా స్వరూప పంపించిన నియామకపు ఉత్తర్వులు మాదాసు చాంద్రకి అందజేయడం జరిగిందని విశాఖ జిల్లా మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ప్రముఖ న్యాయవాది రామకృష్ణ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు ఆయన నియామకపు తెలిపారు. రెండు సంవత్సరాల పాటు కొనసాగుతారని తెలిపారు ఆయన నియామక పత్రం తక్షణం అమల్లోకి వస్తుందని తెలిపారు. మాలలు ఆత్మగౌరవం. సామాజిక న్యాయం.. రాజ్యాధికారం సాధనకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం విలువల కోసం పోరాటం చేస్తామనీ తెలియపరిచారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను మరియు రాజ్యాంగానికి వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బలమైన పోరాటం చేస్తానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాలలు మరియు ఎస్సీ ఎస్టీ ప్రజల సామాజిక సమస్యల పరిష్కారాలకు ఉద్యమిస్తామని ఎస్సీ ఎస్టీ చట్టం అమలు కోసం దళితుల సమస్యల పరిష్కారాలకు ఉద్యమిస్తామని ఎస్సీ ఎస్టీ చట్టం అమలు కోసం దళితుల భూములపై దురాక్రమణ దారులపై పోరాటం చేస్తానని తెలిపారు. రాజ్యాంగ హక్కుల కోసం రాజ్యాంగ పరిరక్షణ కోసం బలమైన గళం విప్పాలని నరేంద్ర మోడీ, వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలు చేస్తున్న దళిత వ్యతిరేక చర్యలపై ప్రజా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ నియమపు సహకరించిన జాతీయ గౌరవ అధ్యక్షులు వడ్లమూరీ కృష్ణ స్వరూకు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బండి ఈశ్వర్‌కు విశాఖ జిల్లా మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రముఖ న్యాయవాది రామకృష్ణకు ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన మాదాసు చారేంద్ర హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 26 తేదీన విశాఖపట్నం పాయకరావుపేట లో జరగబోయే భారత రాజ్యాంగ పరిరక్షణ సభకు దళితులు తరలి రావాలని పిలుపునిచ్చారు.

# ఆరోగ్యం - మీ చేతుల్లో, చేతల్లో

- చెత్తను విభజించి పారిశుద్ధ్య కార్మికులకు అందజేయండి
- డెంగూ, మలేరియా వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడండి
- జ్వరం వస్తే రక్తపరీక్ష, డాక్టరును సంప్రదించండి
- ఫాగింగ్, స్ప్రేయింగ్ ద్వారా డెంగ్యూ ప్రబలకుండా చూడండి
- 47వ వార్డులో డెంగ్యూ వ్యాధిగ్రస్తులకు పరామర్శించిన కమిషనర్ డా॥ జి. సృజన



విశాఖపట్నం: చెత్తను ఇంటివద్దనే తడి - పొడి చెత్తగా వేరు చేసి విడివిడిగా పారిశుద్ధ్య కార్మికులకు తప్పనిసరిగా అందజేయాలని జివిఎంసి కమిషనర్ డా॥జి. సృజన పేర్కొన్నారు. 4వ జోన్ 47వ వార్డులో డెంగ్యూ వ్యాధిగ్రస్థుల ఇంటిని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. కెజిహెచ్‌లో చేర్పించామని, జ్వరం తగ్గిందని, ప్లేట్ లెట్స్ సంఖ్య పెరిగిందని, అపాయం లేదని బాలిక తండ్రి తెలిపారు.

వీధిలోని గృహస్తులకు తడి - పొడి చెత్త కార్మికులకు ఇస్తున్నారా అని ప్రశ్నించగా డంపర్ బిన్లలో వేస్తున్నామని తెలిపారు. కార్మికులకు ఇంటివద్దనే చెత్త వేరు చేసి అందజేయాలని కోరారు.

ప్రతిరోజు కార్మికులు వస్తుంటే డంపర్‌బిన్లలో ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించగా రేపటినుండి కార్మికులకు అందజేస్తామని వెల్లడించారు. మలేరియా బృందాలు ఇళ్లను సందర్శించి స్ప్రేయింగ్ చేస్తున్నారా అని ప్రశ్నించగా 11 వ తేదీన వచ్చారని, మలేరియా, డెంగ్యూ వ్యాధులపై అవగాహన కల్పించారని పేర్కొన్నారు.

ప్రతి గృహిణి తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయడంతోపాటు, హెజార్డస్ వేస్ట్ (ప్రమాదకర చెత్తను) వేరుగా ఉంచి కార్మికులకు అందజేయాలని కోరారు.

పర్యటనలో జోనల్ కమిషనర్ సింహాచలం, ఎఎంఓహెచ్ రాజేష్, మలేరియా, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# 20న రాష్ట్ర గవర్నర్ ఇచ్ఛాపురం రాక

శ్రీకాకుళం: రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ ఈ నెల 20వ తేదీన ఇచ్ఛాపురం సందర్శిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె నివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 20వ తేదీ ఉదయం 9 గంటలకు భువనేశ్వర్ నుండి ఇచ్ఛాపురం హెలీకాప్టర్‌లో చేరుకుంటారని ఆయన చెప్పారు. హెలీపాడ్ నుండి ఇచ్ఛాపురం ప్రభుత్వ పాఠశాలకు 9.10 గంటలకు చేరుకుని 10.30 గంటల వరకు ఉంటారని ఆయన తెలిపారు. పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తారని అనంతరం బయలు దేరి ఒడిషా రాష్ట్రం బ్రహ్మపుర వెళతారని కలెక్టర్ చెప్పారు.

# జీవో నెంబర్ 27 ను సవరించాలని సి.హెచ్.వంశీ కృష్ణ శ్రీనివాస్ వినతి



విశాఖపట్నం : వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర కార్యాలయంలో వై.యస్.ఆర్ ట్రేడ్ యూనియన్ వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నగర పార్టీ అధ్యక్షులు శ్రీ సి.హెచ్.వంశీ కృష్ణ శ్రీనివాస్ గారికి జీవో నెంబర్ 27 ను సవరించాలని వినతి పత్రం ఇవ్వడం జరగింది. సోమవారం జరిగే మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో ప్రధానంగా జీవో నెంబర్27 ను సవరించి ,కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్లను రెగ్యులర్ చేయాలని దీనికి సంబంధించి ఉపసంఘంలో గల మంత్రులకు జిల్లా తరుపున తెలియజేయాలని వంశీ కృష్ణ శ్రీనివాస్ గారిని కోరేరు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ , ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు లంక శ్రీనివాసరావు రమణలు సంయుక్త కార్యదర్శి జగదీష్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాయికిరణ్, హెల్త్ అసిస్టెంట్లు కోరడం జరిగింది దీనికి స్పందించిన మంత్రివర్గ ఉపసంఘంలో గల మంత్రులతో మాట్లాడి 27 జీవో సవరణకు కృషి చేస్తానన హామీ ఇచ్చారు దీంతో హెల్త్ అసిస్టెంట్లు అప్పలాచారి మల్లేష్ .కె శ్రీను నాగరాజు గణేష్లను కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమ లో విశాఖ తూర్పు మైనార్టీ ఇన్ చార్జ్ శ్రీ అలీ గారు తదితరాలు పాల్గొన్నారు.

# *టీడీపీ ఆముధాలవలస నియోజకవర్గ ఎన్నికల పరిశీలకునిగా సతివాడ శంకర రావు*



సింహాచలం: టీడీపీ రాష్ట్ర నాయకత్వం త్వరలో జరగబోయే సంస్థాగత ఎన్నికలుకు నాయక లును కార్యకర్తలను సిద్దంచేస్తూ స్థానిక ఎన్నికలలో పార్టీకి పూర్వవైభవం తెచ్చి విజయఢంకా మ్రోగించే దిశగా అందుకు తగ్గ ప్రణాళికల లో భాగంగా అన్ని నియోజక వర్గాలకు నాయకులను పరిశీలకునిగా ప్రకటించింది ఇందులో భాగంగా 72 వ వార్డ్ సీనియర్ నాయకుడు మాజీ జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు 72 వ వార్డ్ అధ్యక్షుడుచినగధిలి మండల బీ సీ సెల్ ప్రధాన కార్యదర్శి గా పలు సేవలందించిన సతివాడ శంకర్ రావు ను శ్రీకాకుళం జిల్లా ఆముధాల వలస నియోజకవర్గం ఎన్నికల పరిశీలకునిగా నియమిస్తూ ఆదేశాలు జారీచేశారు ఈ సందర్భంగా 72 వ వార్డు టీడీపీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా సతి వాడ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పజెప్పిన నారా చంద్రబాబు నాయుడు గారికి రాష్ట్ర జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ స్థానిక ఎన్నికలలో పార్టీకి పూర్వవైభవం తేచ్చే దిశగా శక్తివంచన లేకుండా శ్రమిస్థానని అన్నారు.

# *22న రాష్ట్ర ఎస్.సి, ఎస్.టి కమీషన్ ఛైర్మన్ రాక*

శ్రీకాకుళం : రాష్ట్ర ఎస్.సి, ఎస్.టి కమిషన్ ఛైర్మన్ డా.కారెం శివాజి ఈ నెల 22వ తేదీన శ్రీకాకుళం జిల్లాలో పర్యటిస్తున్నారని జిల్లా కలెక్టర్ జె నివాస్ శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. 22వ తేదీ ఉదయం 9.45 గంటలకు శ్రీకాకుళం చేరుకుని ఎస్.సి, ఎస్.టి సంఘాలు, ప్రతినిధుల నుండి వినతి పత్రాలు స్వీకరిస్తారని అనంతరం మద్యాహ్నం 1.40 గంటలకు బయలు దేరి విశాఖపట్నం వెళతారని ఆయన చెప్పారు.

# నేడు యుపిఎస్‌సి పరీక్షలు



విశాఖపట్నం: ఈ నెల 17వ తేది ఆదివారం జరగనున్న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నేషనల్ డిఫెన్స్ అకాడమీ మరియు నేవల్ అకాడమీ పరీక్షలను సంబంధిత శాఖల అధికారులు ఎటువంటి లొటుపాట్లు లేకుండా విజయవంతం చేయవలసినదిగా జిల్లా రెవెన్యూ అధికారి మరియు ఇన్ చార్జ్ జాయింట్ కలెక్టరు యం .శ్రీదేవి తెలిపారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో పరీక్షల నిర్వాహణ ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్.డి.ఎ.మరియు నేవల్ అకాడమీ పరీక్షలు మొదటి సెషన్ ఉ.10 గం .లనుండి మ.12.30 వరకు , రెండవ సెషన్ మ. 2.గం .లనుండి సా.4.30 వరకు జరగనున్నాయని, 18 సెంటర్లలో 7,159 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారన్నారు. యు.పి.ఎస్.సి.ఇన్ స్పెక్టింగ్ అధికారి డి.బిస్వాస్ పర్యవేక్షణలో నగరంలో 18 పరీక్షా కేంద్రాలకు జిల్లా స్థాయి అధికారులను తనిఖీ అధికారులుగా నియమించడం జరిగిందన్నారు. అన్నీ పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చెయవలసినదిగా పోలీసు అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద త్రాగు నీరు, మరుగుదొడ్ల సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో నిరంతర విద్యుత్ సౌకర్యాన్ని కల్పించవలసినదిగా విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు వెళ్లేందుకు వీలుగా బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేయవలసినదిగా సూచించారు. పరీక్షా డెట్ తో అందుబాటులో వుండవలసినదిగా మెడికల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి, జి సెక్షెన్ సూపరింటెండెంట్లు లోకేష్, రత్నం పరీక్షా కేంద్రాలకు సంబంధించిన ప్రిన్సిపాల్స్ , పొలీస్, జి.వి.యం .సి, ఏ.పి.ట్రాన్స్ కొ, ఆర్ .టి.సి., పోస్టల్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు హాజరయ్యారు.

# మధురవాడ భగవాన్ దాస్ కాలనీలో జెడ్ సి పర్యటన




మధురవాడ : జిల్లా మంత్రి అవంతి ఆదేశాల మేరకు వార్డు పర్యటనలు నిర్వహిస్తున్న జోన్ వన్ జోనల్ కమిషనర్ బి రాము శనివారం నాలుగో వార్డు పరిధి భగవాన్ దాస్ కాలనీ లో పర్యటిస్తూ స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిని నిల్వ చేయడం వల్ల దోమలు వ్యాప్తి చెంది మలేరియా డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఈ విషయంలో ఆరోగ్యశాఖ సిబ్బంది అధికారులు చెబుతున్న జాగ్రత్తలు సూచనలు తప్పక పాటించాలని ప్రజలను హెచ్చరించారు. నాలుగో వార్డు వైయస్సార్ పార్టీ నాయకులు, అన్ని విభాగాల అధికారులతో కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు, పారిశుధ్ధ్య నిర్వహణ పందులు, కుక్కలు నివారణ, కాలువలు ఏర్పాటు, తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట, వీధుల్లో విచ్చలవిడిగా చెత్త వేయకుండా ఉండుట పై ప్రజలకు స్వయంగా అవగాహన కల్పించారు, ఈ పర్యటనలో ఏ ఎమ్ హెచ్ ఓ డాక్టర్ జయరాం, నాలుగో వార్డ్ వైకాపా అధ్యక్షుడు బొట్టా అప్పలరాజు, నాలుగో వార్డ్ మహిళా అధ్యక్షురాలు కొండపల్లి వరలక్ష్మి, పిళ్ళా రమణ, జీవీఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 42 వార్డులో అన్న సమారాధన



ఎన్ ఏ డీ : స్థానిక జీవీఎంసీ 42 వార్డు గణేష్ నగర్‌లో అన్న సమారాధన కార్యక్రమం శనివారం జరిగింది శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు సందర్భంగా ఈ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి గణబాబు హాజరై అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుతగా శ్రీ గౌరీపరమేశ్వరుల దర్శించుకున్న అనంతరం సంఘ సభ్యులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు.

కంచరపాలెం టూ ఐటీఐ జంక్షన్ గౌరీ సంఘం ఆధ్వర్యంలో గౌరీ పరమేశ్వరులు సారె ఊరేగింపులో పాల్గొన్న ఎంఎల్ఏ గణబాబు

68వ వార్డు గోపాలపట్నం గౌరీపరమేశ్వరుల ఉత్సవాల్లో భాగంగా అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఏం ఎల్ ఏ గణబాబు.

# కేజీ ఉల్లి రూ.25లకే



పెందుర్తి : ఉల్లిపాయలు కొనాలంటే ప్రజలకు కన్నీళ్లు వస్తున్నాయి. కేజీ ఉల్లిపాయలు ధర ఒక్కసారిగా మార్కెట్లో 60 రూపాయలకు పెరగడంతో ప్రజలు వీటిని కొనలేక అవస్థ పడుతున్నాడు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెందుర్తి రైతుబజార్లో కిలో ఉల్లిపాయలు 25/- రూపాయలు చొప్పున ఒక్కొక్కరికి ఒక కేజీ చొప్పున విక్రయించే కార్యక్రమాన్ని పెందుర్తి రైతు బజార్ ఎస్టేట్ అధికారి కొండబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు మనిషి ఒక్కొక్కరికి కిలో ఉల్లిపాయలు రూ.25/- రూపాయలకే సబ్సిడీపై అందించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల సదస్సుపై ఒక్రిడ్జ్ విద్యార్థులు అవగాహన ర్యాలీ



విశాఖ సిటీ: 20 రోజులు పాటు నిర్వహించే ప్రపంచ బాలల దినోత్సవ వేడుకలలో భాగంగా, ఒక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, విశాఖపట్నం విద్యార్థులు ఐక్యరాజ్యసమితి బాలల హక్కు సదస్సు అంశాలపై అవగాహనను విస్తరించారు. ఇందుకు సంబంధించి ఒక అవగాహన ర్యాలీని నేడు బీచ్ రోడ్డులోని కాళీమాత గుడి నుంచి బీచ్ రోడ్డు వెంబడి సూర్యోదయానికి ముందుగా నిర్వహించారు. ఈ ర్యాలీ నందు 150 మంది విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు బాలల హక్కులకు సంబంధించిన నినాదాలను అత్యంత ఉత్సాహంగా ప్రకటించారు. బాల కార్మికుల తొలగింపు నుండి బాలలపై వివక్షత వరకు విద్యార్థులు రూపొందించిన వివిధ శ్రేణుల ప్లకార్డులు ప్రదర్శించారు. యొక్క 54 ఆర్టికిల్స్ (సూత్రాలు) ఒక్కొక్కదానికి సంబంధించి ఆచరణ విధానం మరియు అవగాహన ప్రచారాన్ని ఒక్కో వర్గం (సెక్షన్ ) రూపొందిస్తుంది. ర్యాలీ ముగిసిన తర్వాత వివిధ తరగతుల విద్యార్థులు మూకాభినయం, ఫ్లాష్ మాబ్, ప్రసంగాలు మరియు పాటలు పాడటం నిర్వర్తించారు. ఈ కార్యక్రమాలను ఉదయాన్నే తిరుగుతున్న వారు మరియు సాధారణ ప్రజానీకం బాగా ఆదరించారు.బాలల హక్కులకు సంబంధించిన వివిధ అంశాల గురించి మరియు యొక్క 42 ఆర్టికల్ నందు తెలిపిన బాలల హక్కుల యొక్క అవగాహనను సామాన్య ప్రజానీకమునకు విస్తరించాల్సిన ప్రాముఖ్యత గురించి ఒక్రిడ్జ్ స్కూల్ ప్రిన్సిపాల్ బిజు బేబీ ఈసందర్భంగా మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా 29 దేశాలలో ఉన్న 66 గోర్డ్ ఆంగ్లియా స్కూల్స్ తో బాలల హక్కులు గురించి చర్చలు జరుపుటకు మరియు తమ ఆలోచనలు పంచుకోవటానికి గ్లోబల్ క్యాంపస్ ఆన్ లైన్ పోర్టల్ ద్వారా ఒక్రిడ్జ్ విద్యార్థులు సహకరిస్తారని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా అనేక మంది తల్లిదండ్రులు బాల కార్మికులు మరియు వివక్షత తొలగించుట పట్ల ఆలోచన చేయవలసిన ప్రాముఖ్యత గురించి ప్రసంగించారు. ఇళ్ళలో పనిచేస్తున్న బాల కార్మికులు మరియు పాఠశాల విద్యనూ కోల్పోతున్న బాలల పట్ల విద్యార్థులు సున్నితత్వం కలిగి వుంటారు. కనుక విద్యార్థులు తమ ఖాళీ సమయంలో ఇలాటి బాలలకు ప్రాథమిక విద్యను అందించటం తమ వంతు కృషిగా నిర్వర్తించాలని విద్యార్థులను తల్లిదండ్రులు కోరటం , జరిగినది. దీనివలన స్కూలు నుండి తాము పొందిన పరిజ్ఞాన్ని పాఠశాల చదువుకు నోచుకోని ఇతర పిల్లలకు వ్యాపింప చేయవచ్చును అన్నారు.



***తూర్పు గోదావరి జిల్లా కొత్త పేట నియోజకవర్గం జొన్నాడ గ్రామంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా గోదావరి ఇసుక ర్యాంపు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ కురసాల కన్నబాబు, ఎమ్మెల్యే జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు***

# పత్రికా స్వేచ్ఛను కాపాడుదాం

దేవరాపల్లి : పత్రికా స్వేచ్ఛపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను వ్యతిరేకించి పత్రికా స్వేచ్ఛను కాపాడుకుందామని చోడవరం ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పి.నానాజీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పి. నాగభూషణం ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ పత్రికా దినోత్సవం పురస్కరించుకొని పి హెచ్ సి లో రోగులకు, వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.

పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లా వేసే విధానాలు ఈ ప్రభుత్వాలు విడాలన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి. సన్యాసిరావు, కె. అప్పారావు, పి.గణేష్ పి. అప్పారావు, ఎమ్.ఎ. నాయుడు బి.వి. ప్రసాద్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విజయభాను
## సంపాదకీయం

### సైనిక తిరుగుబాటు దారుణం

లాటిన్ అమెరికాలో సామాజిక-ఆర్థికాభివృద్ధికి నమూనాగా మారిన బొలీవియాలో సైనిక తిరుగుబాటు చోటుచేసుకొని దేశాధ్యక్షుడు ఎవో మొరేల్స్ మెక్సికోలో తలదాచుకోవలసి రావడం విషాదకర పరిణామం. మొరేల్స్ వైదొలిగినట్టు ప్రకటించగానే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హర్షం వ్యక్తం చేస్తూ ఇక వెనిజులా, నికారుగువా నాయకులకు కూడా ఇదేగతి పట్టాలనే రీతిలో శాపనార్థాలు పెట్టారంటే, బడుగు దేశాల ప్రజలు బతికి బట్టకట్టకుండా బడాదేశాల పాలకులు ఎంత కరుకుగా వ్యవహరిస్తారో తెలుస్తున్నది. మొరేల్స్ లాటిన్ అమెరికా దేశాలలోనే మొదటి భూమిపుత్ర నాయకుడు. స్థానిక తెగల సామాజిక-ఆర్థికాభివృద్ధికి పాటుపడిన నాయకుడు. దాదాపు దశాబ్దన్నరగా బొలీవియాను పాలిస్తున్న మొరేల్స్ గత అక్టోబర్‌లో 4వ సారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అధ్యక్ష ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ఉన్నతవర్గాలకు చెందిన ప్రతిపక్షం గగ్గోలు పెట్టింది. అంతర్జాతీయ బృందాలు దీనికి వంతపాడాయి. మళ్లా ఎన్నికలకు కూడా మొరేల్స్ సిద్ధమని ప్రకటించా రు. కానీ ఆయన అసలు పోటీనే చేయవద్దనే షరతును అంగీకరించలేదు. మొదట పోలీసులు, ఆ తర్వాత సైన్యం తిరుగుబాటు చేయడంతో మొరేల్స్ అధ్యక్ష పదవికి రాజీనామా సమర్పించి మెక్సికోలో ఆశ్రయం పొందారు. మొరేల్స్ స్థానంలో తానే తాత్కాలిక అధ్యక్షురాలినని చట్టసభ సభ్యురాలు జీనైన్ అనీజ్ ప్రకటించుకున్నారు. కానీ మొరేల్స్ రాజీనామాతో బొలీవియాలో రాజకీయ శూన్యం ఏర్పడ్డది. ఆయన మద్దతుదారులు ఆందోళన చేపట్టడంతో దేశంలో సంక్షోభం నెలకొన్నది. సుస్థిరంగా పాలన సాగుతున్న దేశం కల్లోలభరితమైపోయింది. ఈ ఘటన ఒక్క బొలీవియాకు సంబంధించినదే కాదు, మొత్తం లాటిన్ అమెరికాలో రాజకీయాలను శాసించడం కోసం, వనరులను చేజిక్కించుకోవడం కోసం సాగుతున్న కుట్ర అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి 1980,90 దశకాల్లో ఆర్థిక సరళీకరణ విధానాల మూలంగా ప్రజల బతుకులు దుర్భరం కావడంతో లాటిన్ అమెరికా దేశాల్లో వామపక్ష ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఇవి కమ్యూనిస్టు ప్రభుత్వాలు కావు కానీ, వనరులపై ప్రజలకే హక్కు ఉంటుందని, అభివృద్ధి ఫలాలను ప్రజల సంక్షేమానికి మళ్లించాలనే విధానాలను అవలంబించాయి. ప్రపంచవ్యాప్త పోకడ మూలంగా, కార్పొరేట్‌శక్తులు తమ పాలనను అస్థిరత్వం పాలుచేస్తాయనే భయంతో విదేశీ పెట్టుబడులను కూడా అనుమతించాయి. ఈ పరిణామాన్ని యురోపియన్ దేశాల్లో అవలంబించిన ప్రజాస్వా మ్య సోషలిస్టు విధానాలతో కొందరు పోల్చారు. ఈ నాయకుల పాలన మూలంగా లాటిన్ అమెరికాలో పేదరికం తగ్గిపోయి మధ్యతరగతి వర్గం పెరిగిపోయింది. 2002-12 మధ్యకాలంలో లాటిన్ అమెరికా దేశాల్లో ఏటా కోటి మంది లెక్కన మధ్యతరగతి విస్తరించింది. 2000-14 మధ్యకాలంలో పేదరికం 45 నుంచి 25 శాతానికి తగ్గిపోయింది. బొలీవియాలో మొరేల్స్‌తోపాటు వెనిజులాలో చావెజ్, ఈక్వెడార్‌లో రఫేల్ కొరియా వంటివారు గనులను ఇతర వనరుల ను ప్రభుత్వరంగంలో పెట్టి సామ్రాజ్యవాద విధానాలను వ్యతిరేకించారు. బొలీవియాలో స్థానిక జాతులన్నీ ఏకమై రాజకీయ ఆధిపత్యం కోసం ఉద్యమిస్తున్న తరుణంలో మొరేల్స్ వారికి నాయకత్వం వహించారు. మొదటిసారిగా భూమిపుత్రుడే దేశాధ్యక్షుడు కావడంతో సామాజికాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలుచేశాడు. గ్రామీణ పేదలు, భూమి పుత్రులు మొరేల్స్ విధానాలకు మద్దతు ఇస్తున్నారు. కానీ సంపద కేంద్రీకరణను కోరుకునే నగర ప్రాంత ఉన్నతవర్గం, శ్వేతజాతీయులు మాత్రం మొరేల్స్‌ను గద్దె దింపడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ రెండువర్గాల వైరుధ్యమే బొలీవియా సంక్షోభానికి కారణమైంది. బొలీవియాలో ఆందోళనలను సృష్టించి సైన్యం మద్దతుతో మొరేల్స్ ప్రభుత్వాన్ని కూలదోయడం వెనుక దేశంలోని ఉన్నతవర్గాలతో పాటు విదేశీ కార్పొరేట్‌సంస్థల కుట్ర ఉన్నదనే ఆరోపణలున్నా యి. లాటిన్ అమెరికా దేశాలలో వనరులపై కన్నేసిన అమెరికా-యురోపియన్ కంపెనీలే అక్కడ సంక్షోభాలు సృష్టిస్తుంటాయనేది తెలిసిందే. భవిష్యత్తులో శిలాజ ఇంధనాల స్థానంలో విద్యుత్ ఉపయోగం పెరిగిపోయే అవకాశాలున్నాయి. ఈ విద్యుత్ బ్యాటరీలకు లిథియం అవసరం. భూగోళంపై లిథియం నిలువల్లో యాభై నుంచి డెబ్భై శాతం బొలీవియాలో ఉన్నాయని అంచనా. ఇప్పటికే పొరుగున ఉన్న అర్జెంటీనా, చిలీ దేశాల్లో లిథియం తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. బొలీవియాలో మాత్రం ప్రభుత్వరంగ సంస్థతో పొత్తు పెట్టుకోవడం ద్వారా తవ్వకాలు సాగించాలని మొరై ల్స్ పట్టుబడుతున్నారు. ఇప్పటికే పలు కార్పొరేట్ కంపెనీలను పంపించివేయడం వల్ల అవి పరిహా రం కోసం అంతర్జాతీయ వేదికలపై న్యాయపోరాటం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో పశ్చిమాసియా మాదిరిగా ఈ ప్రాంతాన్ని గుప్పిట పెట్టుకోవడం కోసమే బొలీవియాలో అనిశ్చితిని సృష్టించాయనే అభిప్రాయమున్నది.

## జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా సీనియర్ పాత్రికేయుడు సాంబశివరావును ఆశీర్వదించిన శ్రీచరణులు



అన్నవరం (తూ.గో. జిల్లా): ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరంలో జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ పాత్రికేయుడు డి హెచ్ వి సాంబశివరావును విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారు సత్కరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామివారు మాట్లాడుతూ పత్రికా విలేకరులు సమాజానికి, ప్రభుత్వానికి మధ్య వారధిలాంటి వారు అన్నారు. సాంబశివ రావు ఓ వైపు పాత్రికేయునిగా పనిచేస్తూ మరో వైపు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు అని అభినందించారు. జాతీయ పత్రికా దినోత్సవం పాత్రికేయులకు పండగ లాంటిదని అన్నారు. సాంబశివరావు పీఠానికి కావలసిన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కురసాల.కన్నబాబు, అవంతి. శ్రీనివాస్, ఆలయ ఛైర్మెన్ రాజా ఐ వి రోహిత్, ఈవో వేంద్ర. త్రినాథరావు, ఏఈఓ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవములు





విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 13వార్డు గురుద్వార జక్షన్లో శ్రీ శ్రీ శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవములు సందర్భంగా అన్నసమారాదన కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని దేవుడిని దర్శించుకొని అన్న వితరణ చేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఈ కార్య క్రమంలో 13 వార్డు అధ్యక్షులు సారిపల్లి గోవింద్, బోగవల్లి గోవింద్, శ్రీ శ్రీ శ్రీ గౌరీ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దశలువారిగా మద్యపానం నిషేదంపై ప్రభుత్వం కట్టుబడి ఉంది




గాజువాక: దశలువారిగా ఏపీలో మద్యంపాన నిషేదానికి వైకాపా ప్రభుత్వం కట్టుబడి ఉందని గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి అన్నారు. శనివారం జీవియంసీ 61వ వార్డు కృష్ణదేవరాయ కూడలి సమీపంలోని గాజువాక క్లబ్ లో ప్రొహిబిషేన్ అండ్ ఎక్సైజ్ ఆధ్వర్యంలో వాలంటీర్లకు మద్యపానం నిషేదంపై అవగాహన సదస్సు ను నిర్వహించారు. బెల్టుషాపులు, గుట్కాల విక్రయం, మత్తుపదార్థాలు, వంటసారాలు తదితర అంశాలుపై అవగాహన కల్పించారు. వీటిని గుర్తించిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ సి.యం. జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తుందని అన్నారు. ప్రజాసంకల్పయాత్రలో మద్యపాన నిషేదంపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఇచ్చిన హామీ ప్రకారం మద్యపాన నిషేదం దశలువారిగా కొనసాగించేందుకు ప్రభుత్వ చర్యలు చేపడుతుందని అందుకు వాలంటీర్లకు పూర్తిగా అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమం ముఖ్యద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ టి. శ్రీనివాసరావు, ఎక్సైజ్ సూపరెండెంట్ ఎన్.అన్నపూర్ణ, అడిషనల్ ఎక్సైజ్ సూపరెండెంట్ ఆర్.ప్రసాద్, గాజువాక జెడ్సీ డి. శ్రీదర్, సిఐలు జయరామరెడ్డి, మరళీధర్, లక్ష్మి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యపనితీరును పరిశీలించిన జీవీయంసీ కమీషనర్ డాక్టర్ సృజన

సింథియా/ములగాడ: పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 47వ వార్డులో జీవీయంసీ కమీషనర్ డాక్టర్.సృజన శనివారం విస్తృతంగా పర్యటించారు. పారిశుద్ధ్య పనితీరును పరిశీలించి స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం నక్కవానిపాపలెంలో డెంగ్యూ సోకిన బాధిత కుటుంబాన్ని కలిసి పలు సూచలను చేసారు. పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని, చెత్తను అందించేటప్పుడు, తడి, పొడి చెత్తగా వేరుచేసి అందించాలని కోరారు. స్వచ్ఛ విశాఖగా తీర్చిదిద్దేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోన్-4జెడ్సీ సింహాచలం, సియంఓహెచ్ హేమంత్,ఎంఎంహెచ్ రాజేష్, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి పడి పూజలు ప్రారంభం



మాధవధార : కేరళలో గల శబరిమల దేవస్థానం లో నవంబర్ 16వ తేది నుంచి వరుసగా 41రోజులు పాటు హరి హర సుతుడు అయ్యప్ప స్వామి వారికీ మండల పూజ కాలం ప్రారంభోత్సవం సందర్బంగా నేటి నుంచి అయ్యప్ప స్వామి వారి దర్శనం,విశేష పూజలు ప్రారంభం కానున్నాయి.శబరిమలై లో దేవాలయంలో మండల పూజలు ప్రారంభం నుంచి పలు చోట్ల పడి పూజలను ప్రాంభించడం ఆనవాయితీ గా వస్తుంది.కావున ఇదే క్రమంలో మాధవధారలో బమ్మిడి సంతోష్ కుమార్ గురుస్వామి పీఠంలో

పడిపూజలు ప్రారంభించి, స్వామివారికి విశేష పంచామృ తాలును సమర్పించి 150మంది అయ్యప్ప భక్తులుతో కలిసి పడి పూజలు నిర్వహించి కైంకర్యం ప్రసాదాలు కూడా అందజేయడం జరిగింది.



## ఇసుక నిల్వ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మేల్యే యు వి రమణమూర్తి రాజు



అచ్యుతాపురం : మండల కేంద్రమైన అచ్యుతాపురంలో శనివారం యలమంచిలి ఎమ్మేల్యే యు వి రమణమూర్తి రాజు ఇసుక నిల్వ కేంద్రాన్ని ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ సీతారామరాజు ,ఎండిఓ నిర్మలా కుమారి ,తహశీల్దార్ నారాయణరావు , అధిక సంఖ్యలో వైసిపి నాయకులు పాల్గొన్నారు .

### యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలుగా
## శ్రీనివాసురాజు, సబ్బారపు నూకారాజు



అచ్యుతాపురం : యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . శనివారం మండల కేంద్రమైన అచ్యుతాపురం ప్రాధమిక పాఠశాల ఆవరణలో జరిగిన యుటిఎఫ్ మండల శాఖ ఎన్నికలలో అధ్యక్షులుగా ఎన్ శ్రీనివాసురాజు , ప్రధాన కార్యదర్శిగా సబ్బారపు నూకారాజు ఎన్నికయ్యారు . జిల్లా కార్యవర్గ సభ్యులు కె శ్రీకాంత్ ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించిన ఈ ఎన్నికలలో గౌరవ అధ్యక్షులుగా బి శివానందం , సహాధ్యక్షులుగా కె కరుణ్ కుమార్ , ఎం సూర్యలక్ష్మి ,ఆర్థిక కార్యదర్శి కె మురళి కార్యదర్శిలుగా కుమారి , అనురాధ , స్వర్ణలత , మురళీమోహన్ మహిళా కన్వీనర్ పి లావణ్య , ఆడిట్ కన్వీనర్ సత్యనారాయణ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ప్రకాష్ ,శ్రీలక్ష్మి , సుభాషిణి,ఎస్తేర్ రాణి లు ఎన్నికయ్యారు.

## టీడీపీ నియోజకవర్గ ఎన్నికల ఆబ్సెర్వేర్గా గొల్లంగి ఆనందబాబు



మధురవాడ : టీడీపీ నియోజకవర్గ ఎన్నికల ఆబ్సెర్వేర్గా విశాఖ అర్బన్ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబుని నియమించినట్టు మహా విశాఖ నాలుగో వార్డ్ పరిధి ఆనందబాబు నివాసం లో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. తనని నమ్మి టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

1996 నుండి 23 సంవత్సరాలుగా టీడీపీ అధినాయకత్వం ఏ పని చెప్పిన , పార్టీ ఏ పదవి ఇచ్చిన టీడీపీ గెలుపే లక్ష్యంగా పని చేస్తున్నాని, అలాగే ఇప్పుడు పచ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎన్నికల అబ్జ్వార్ గా నియమి0చిన చంద్రబాబునాయుడు గారికి కృతజ్ఞతలు తెలిపారు పచ్చిమ నియోజకవర్గ టీడీపీ మీూా గణబాబు సూచనల మేరకు టీడీపీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు.

## నేడు శిల్పారామంలో సత్యహరిశ్చంద్ర పౌరాణిక నాటకం

మధురవాడ : మహా విశాఖ 4 వార్డ్ పరిధి శిల్పారామం (జాతర) యందు వారాంతపు జరుగు సంస్కృత కార్యక్రమాలు లో భాగంగా 17వ తేదీ ఆదివారం సాయంత్రం ఆరు గంటల కు విశాఖ ఉషారాణి కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్, విశాఖపట్నం వారిచే శ్రీసత్యహరిశ్చంద్ర పౌరాణిక నాటకం ప్రదర్శన ప్రదర్శింప బడునని జాతర పరిపాలన అధికారి టి విశ్వనాథ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## వైభవంగా మహాశివునికి లక్ష బిల్వార్చన పూజ

గాజువాక: ఉడాకాలనీ శివాలయంలో కార్తీమాసం సంధర్భంగా గాజువాక నియోజకవర్గం మొదటి ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య ఆధ్వర్యంలో మహాశివునికి లక్షబిల్వార్చన పూజను శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉడా ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, గాజువాక ఎమ్మెల్యే తిప్పలనాగిరెడ్డిలు, అనకాపల్లి ఎమ్మెల్యే గుడివాడ అమర్‌లు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కల్గివుండాలని, తద్వారా మనశ్శాంతిని పొందవచ్చునని అన్నారు. గాజువాక మొదటి ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య మాట్లాడుతూ ప్రతీ ఏడాది కార్తీక మాసం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఘనంగా అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పలగురుమూర్తి రెడ్డి, ఇంటక్ నాయకులు మంత్రిరాజశేఖర్, మాజీ కార్పోరేటర్లు జి.వి.కృష్ణారావు, గంధం శ్రీను, పల్లా శ్రీను, నాయకులు డిపిఆర్ చందు, దామాసుబ్బారావు, పూర్ణానందశర్మ, అధిక సంఖ్యలో భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు చర్చించేందుకే గ్రామసభలు

గొలుగొండ: సాలికమల్లవరం గ్రామ రామాలయం వద్ద శనివారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి స్వామి మాట్లాడుతూ పంచాయతీలో ఉన్న మూడు గ్రామాలకు సంవత్సరనంతరం బడ్జెట్ సమావేశం పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలపై గ్రామస్థులను అడిగి వివిధ సమస్యలు గ్రామసభలో చర్చించి ఆమోదం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జీడి రైతుల సంఘం కార్యదర్శి పి.మల్లేశ్వరరరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న రైతులు ఈ జీడి మామిడి, వివిధ పంటలపై వచ్చే రాయితీలను రైతులు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. అంతేకాకుండా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ పథకాలు ప్రజలు పార్టీలకు అతీతంగా ఉపయోగించు కోవాలని ఆయన పేర్కొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి: దుంగదేవన్‌రాజు



సింథియా/ములగాడ: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇసుక విధానంతో భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారని, ఆర్ధికంగా చితికిపోయారిని వారిని తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన నాయకులు దుంగదేవన్‌రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 48వ వార్డు జనతాకాలనీ లేబర్ జంక్షన్ వద్ద శనివారం ఏర్పాటు చేసిన స్వర్గీయ డొక్కాసీతమ్మ ఆహార శిభిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు బాసటగా జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు డొక్కా సీతమ్మ ఆహార శిభిరాలను రెండు రోజులు నిర్వహిస్తున్నామని. రెండోవరోజైన శనివారం జనతాకాలనీ లేబర్ జంక్షన్ వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సమస్య పరిష్కరించేవరకు జనసేన పార్టీ వారికి అండగా నిలుస్తుందని తెలిపారు. సుమారు 400మంది భవననిర్మాణ కార్మికులు ఆహార శిభిరంలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు ఇంద్రజిత్, అజయ్,రాజు, ప్రతిష్, వాసు, సునీల్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను Minimum 7 days క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2560004

## భక్తి శ్రద్ధలతో లక్ష్మీగణపతి హెూమం



చోడవరం స్వయంభూ విఘ్నేశ్వర ఆలయంలో లక్ష్మీగణపతి హెూమం చేస్తున్న అర్చకులు

చోడవరం : సంకష్టహర చతుర్థి సందర్భంగా పట్టణంలోని స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో లక్ష్మిగణపతి హెూమ పూజ కార్యక్రమాన్ని శనివారం భక్తి, శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్, ఆధ్వర్యంలో అర్చకులు కొడమంచిలి వెంకటరావు, శ్రీనివాస్, పురోహితులు దవళ ప్రసాద్, స్వామి వారికి విశేష పూజలు జరిపారు. దేవాదాయశాఖ ఈవో యస్.వి.వి.సత్యనారాయణ మూర్తి, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జావా పెరాక్ యొక్క ఉత్పత్తి వెర్షన్‌ను ప్రారంభించింది

తిరుపతి : క్లాసిక్ లేజెండ్స్ ప్రయివేటు లిమిటెడ్ (సిఎల్‌పిఎల్) భారత మార్కెట్లోకి తన మూడో మోడల్ జావా పెరెక్‌ను విడుదల చేసింది. దీన్ని మహీంద్రా గ్రూపు ఛైర్మన్ ఆనంద్ మహీంద్రా, సిఎల్‌పిఎల్ డైరెక్టర్లు అనుపమ్ థరెజా, బొమన్ ఇరానీ ఆవిష్కరించారు. న్యూఢిల్లీఎక్స్‌షోరూం ధరను రూ.1.95 లక్షలుగా నిర్ణయించారు. 334 సిసి ఇంజిన్ కలిగిన ఈ బైకు కోసం 2020 జనవరి నుంచి ఆన్‌లైన్ బుకింగ్స్‌ను తెరువనున్నట్లు ఆ కంపెనీ తెలిపింది. వచ్చే ఏడాది ఏప్రిల్ ఋంచి ఖాతాదారులకు అందించనున్నట్లు పేర్కొంది. క్లాసిక్ లెజెండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కో-ఫౌండర్ ఖఎజా; డైరెక్టర్ అనుపమ్ తరేజామాట్లాడుతూ,గత సంవత్సరం ఈ రోజు మేము జావా ప్రారంభించినప్పుడు ఇది నాకు మరియు నా బృందానికి గర్వకారణం.

## పుట్టపాడు గ్రామంలో చెక్ డ్యామ్ నిర్మాణం చేయాలి



పుట్టపాడు గ్రామంలో చెక్ డ్యాం నిర్మాణం జరపాలని పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి డి కే బాలాజీకి వినతి పత్రం ఇస్తున్న వి.నాగేశ్వరరావు

అనంతగిరి : మండలం వాలాసి పంచాయతీ పుట్టపాడు గ్రామంలో చెక్ డ్యామ్ నిర్మాణం చెయ్యాలని దానిమూలంగా చీమగెడ్డ బొడ్డపాడు గ్రామంలోని సుమారు 200ఎకరాలు భూములు సాగుబడిలో వస్తాయని పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి డి.కె.బాలాజీ వారికి వినతి పత్రం అంద చేసామని విశాఖపట్నం ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు. వి నాగేశ్వరరావు తెలిపారు ఈ కార్యక్రమంలో చీమ గెడ్డ,బొడ్డపాడు రైతులు పాల్గొన్నారని వారు తెలిపారు.

## గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు ఎస్ఐ మోహన్‌రావు



సబ్బవరం : గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఎస్ఐ మోహన్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో స్థానిక గ్రంధాయంలో శనివారం గ్రంధాలయ వారోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్ఐ మోహన్‌రావు పాల్గొని ముందుగా గ్రంధాలయ పితామహుడు అయ్యంకి వెంకటయ్య, గొడిచెర్ల హరిసర్వోత్తమరావుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంధాలయాలు విజ్ఞాన భాండా గారాలన్నారు. గ్రంధాలయాలను వినియోగించుకుని విజ్ఞానాన్ని సంపాదించాలని విద్యార్థులను కోరారు. గ్రంధాలయాల ద్వారా ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చారన్నారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారి పి.వి రమణమూర్తి, ఎస్ భాస్కర్, ఎస్ వరుణ్, పి.పెదపైడిరాజు, గ్రంధాలయ పాఠకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న వైఎస్సార్‌పార్టీ అత్యవసర సమావేశం

కొయ్యూరు : సోమవారం నాడు 18 తేదీన మండలకేంద్రంలో వైఎస్ఆర్ పార్టీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినట్లు పార్టీ నాయకులు జిల్లి బాబులు, అచ్చి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశమునకు కార్యకర్తలు లు, అభిమానులు పాల్గొనాలని వారు కోరారు.

## డిసెంబరు 11న కనకదుర్గ గర్భగుడికి గుమ్మం ఏర్పాటు

నాతవరం : నాతవరం గ్రామంలో నిర్మాణమౌతున్న శ్రీకనక దుర్గమ్మ అమ్మవారి ఆలయ గర్భగుడి ముఖద్వారంకి డిసెంబరు 11, గుమ్మం పెట్టుటకు 19 తేదీల్లో సుముహుర్తం నిర్ణయించారు. ఈ ఆలయానికి గర్భగుడి, ముఖద్వార గర్భగుడికి మొత్తం నాలుగు గుమ్మాలలో ప్రధాన గుమ్మం సోమిధ కర్రతో చేసింది. మిగతా మూడు గుమ్మాలు గ్రానైట్‌తో చెక్కించబడింది. సోమిధ కర్రగుమ్మం ఏజిఆర్, గ్రానైట్ గుమ్మాలను శెట్టి దొరబాబు విరాళంగా ఇచ్చారు. గ్రానైట్ గుమ్మాలను రూ.80వేలు మొత్తం ఏజిఆర్ 60వేలు, శెట్టి దొంగబాబు రూ.లక్ష విరాళంగా అంద జేశారు. సుమారు 30 మంది వేద పండితులు ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ట చేయనుఅన్నరు. శ్రీకనకదుర్గ అమ్మవారు, శ్రీమహాగణపతి, శ్రీఉమామహేశ్వర శివలింగం, శ్రీమహావిష్ణువు, శ్రీసూర్య భాగవాసులు, నవగ్రహ మండపం, ధ్వజ స్తంభం అన్ని ఒకే సారి ఒకే ముహుర్తానికి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నారు.



నిర్మాణమౌతున్న కనకదుర్గ అమ్మవారి దేవాలయం

## చోడవరం భవితా కేంద్రానికి మెగా ఫోన్ బహుకరణ

**- సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలు - బుచ్చియ్యపేట మాజీ ఎంపీపీ ముచ్చకర్ల సత్యారావు**



చోడవరం భవితా కేంద్రానికి మెగా ఫోన్ బహుకరిస్తున్న సత్యారావు

చోడవరం : చోడవరం పట్టణంలోని భవితా కేంద్రానికి బుచ్చియ్యపేట మండలం మాజీ ఎం.పీపీ ముచ్చకర్ల సత్యారావు అన్నారు. తన తండ్రి ముచ్చకర్ల సింహాచలం నాయుడు జ్ఞాపకార్ధం స్థానిక భవితా కేంద్రానికి 9 వేలు విలువైన మెగా ఫోన్ శనివారం బహుకరించారు. వీటిని భవితా కేంద్రం రీసోర్సు ఉపాధ్యాయులు భీశెట్టి అప్పలరాజుకు అంద చేశారు. అలాగే 20 వేల రూపాయలతో భవితా కేంద్రంకు రంగులు, దివ్యాంగ చిన్నారులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్ధం ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. జిల్లాలో ప్రతి భవితా కేంద్రాలకు తమ వంతు సహాయ సహ కారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్క్ ప్రసాద్, సరస్వతీదేవి, ప్రేమ సమాజం రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేటితో జాతీయ గణిత సదస్సు ముగింపు

**సెయింట్ జోసఫ్ కళా జాతీయ గణిత సదస్సు కో-ఆర్డినేటర్ గణిత విభాగాధిపతి డా.కంభంపాటి సుజాత**



విశాఖసిటీ : సెయింట్ జోసఫ్ కళాశాలలో నిన్నటి నుంచి (పారంభ మైన రెండు రోజుల మగణిత సదసు, శనివారం సాయం త్రం ముగిసిందని సదస్సు కో ఆర్టినేటర్ గణిత విభాగా ధిపతి డా. కంభం పాటి సుజాత తెలిపారు. ఉదయం 9 గంటలకు (ప్రారంభ మైన రెండో రోజు సదస్సులో ఛత్తీస్ గఢ్ కేంద్రీయ విశ్వ విద్యాలయం నుండి వచ్చిన ఆచార్య పి.పి.మూర్తి, ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆచారులు డా. పి.విజయలక్ష్మి, ఆచార్య కె.పి. ఆర శాస్త్రి. ఆచార్య కె.వెంకటేశ్వర్లు ఆధునిక గణిత విజ్ఞానంలో వసును కొత పోకడల గురించి ప్రసంగాలు చేసారు. దాదాపు 200 మంది పైగా పాల్గొన్న ఈ జాతీయ సదస్సులో విదారులు, పరిశోధక విద్యార్థులు, ఆచారులు వివిధ అంశాలపై పత్ర సమర్పణ చేశారని ఆచార్య కె.సుజాత తెలిపారు. ముగింపు సమావేశానికి ఉత్తరాంధ్ర గణిత విజ్ఞాన సదస్సు సభులు, ప్రొ.మీనాక్షి సుందరం పాలక సంస్థ సుచులు అతిథులుగా విచ్చేసి జాతీయ సదస్సు నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. వైస్ (పిన్సిపాల్ సిస్టర్ హేము సంస్థల వారికి కృతజ్ఞతలు తెలియ చేసారు. సదస్సు కోఆర్డినేటర్ ఆచార్య సుజాత వందన సమరణకి ముందు పాల్గొన్న వారందరికీ ప్రమాణ పత్రాలు అందజేసారు. అతిథుల్ని ఘనంగా సన్మానించారు.

జాతీయ సదస్సులో 200 పైగా పాల్గొన్న వారితో పాటు సౌజన్య, యోజన, పల్లవి, పార్వతి, రజని, గౌరిశంకర్, శ్రీరామ్ మొదలగు గణిత అధాపకులు, కోఆర్డినేటర్ డా.సుజాతకి సహకరించారు.

## సారా మద్యం రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి

**- అసిస్టెంట్ ఎక్సైంజ్ సూపరిండెంట్ శ్రీనివాసరావు**



దేవరాపల్లి : గ్రామాలను నాటుసారా మద్యం రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని గ్రామ వాలంటీర్లకు అనకాపల్లి అసిస్టెంట్ ఎక్సైంజ్ సూపరిండెంట్ ఎస్. శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఎంపిడిఓ సమావేశ మందిరంలో మండలంలోని రైవాడ, వాకపల్లి, ఏ. కొత్తపల్లి,ముసిడిపల్లి, గ్రామ వాలంటీర్ల శనివారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం నియంత్రణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి సారా, మద్యం నిర్మూలనకు కృషి చేయాలన్నారు.

డిసెంబరు 31 తేదీ నాటికల్లా గ్రామాల్లో పూర్తిగా మద్యం, సారాను అరికట్టడానికి ప్రతి గ్రామ వాలంటరీ కంకణం కట్టుకొని పని చేయాలని అందుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి సిఐ కే. కామేశ్వరరావు, చోడవరం ఎస్ఐ జి.ఫణీంద్రబాబు, తది తరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పరవాడలో వైయస్ఆర్ కరుణతరంగణి చెక్కులు పంపిణీ

ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అధీప్ హాజరు




పరవాడ: పరవాడ మండలంలో రూరల్ ఎలక్ట్రికల్ కోపరేటివ్ సొసైటీ ఆర్.ఈ.సి.ఎస్ సంస్థ అధ్వర్యంలో వైయస్సార్ కరుణ తరంగిణి చెక్కులు పంపిణీ కార్యక్రమం శనివారము జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసన సభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ హజరై అయన చేతులు మీదగా లబ్ధిదారులకు వైయస్సార్ కరుణ తరంగిణి 10,000/ చెక్కలను పంపిణీ చేశారు.

అనంతరము అయన మాట్లడుతూ గ్రామాల్లో విద్యుత్ సమస్య తల్తెత్తుకుండా చూడాలనీ అధి కార్లుకు సూచించారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండలం ఇన్ చార్జ్ అన్నంరెడ్డి అజయ్ రాజ్, రాష్ట్ర సి.ఈ.సి సభ్యులు పయిల శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు సిరపువరపు అప్పలనాయుడు, మాజీ భారత ఆహార భద్రత సభ్యులు పి.ఎస్. రాజు , అర్ ఇసియస్ ఎమ్ డి రామకృష్ణ ,అర్ ఇసియస్ ఎఇలు శేషుసాయి,జగదీష్ , రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి గెడ్డం ఉమా, చల్ల కనకరావు, వెన్నెల సన్యాసి రావు,కూండ్రపు సీతారామయ్య, జూనియర్ అప్పల నాయుడు, బురదరాజు,కూండ్రపు మధు, కోన రామారావు, గొర్లి గోపాలకృష్ణ, కూండ్రపు పెద్దింటి తాతాజీ,వెన్నెల నరసింహారావు, పైల హరీష్, పెద్దిశెట్టి శేఖర్, బండారు రామారావు, పైలటివి అప్పారావు, బూస అప్పలరాజు, చేపల మసేను, సురాడ ముత్యాలరావు, బొండ కనకరావు, ఈరుగుల లక్ష్మీప్రసాద్ మరియు వైయస్సార్సీపి ముఖ్యనాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ...

ఈ వైయస్సార్ కరుణ తరంగిణి చెక్కలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ చిల్డ్రన్స్ డే బహుమతుల పంపిణీ



విశాఖపట్నం : వీసీసీ ఆధ్వర్యంలో నవంబర్ 14 సందర్భంగా ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది. కంచరపాలెం ఏరియాలో ఉండే పిల్లలకు జూనియర్స్ సీనియర్స్ కి విడివిడిగా వివిధ రకాల ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది. రన్నింగ్ డ్రాయింగ్, లెమన్ అండ్ స్పూను, రన్నింగ్, క్విజ్, కోకో, కబడ్డీ వంటి కార్యక్రమాలులో పోటీలు నిర్వహించారు. పాల్గొన్న వారికి ఈరోజు కాంచరపాలెం నరేంద్ర నగర్, చాకలి గెడ్డ, బర్మా క్యాంపులలో బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుధ, చాందిని, దేవి, కమల, జయలక్ష్మి, పద్మ, గిరీషా తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అడ్డూరులో ప్లాస్టిక్ నిషేధంపై విద్యార్థుల ముమ్మర ప్రచారం



ప్లాస్టిక్ నిషేధంపై అడ్డూరులో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

చోడవరం : మండలంలోని అడ్డూరు గ్రామంలోని ప్లాస్టిక్ నిషేధంపై ప్రభుత్వ పాఠవాల విద్యార్థులు శనివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం వలన కలిగే అనర్థాలపై వివిధ నినాదాలు చేస్తూ గ్రామంలో అవగామన ర్యాలీ నిర్వహించి, స్థానికంగా ఉన్న కిరాణా షాపులు, పాన్ షాపు వ్యాపారులకు ప్లాస్టిక్ కవర్లు, క్యారీబ్యాగులు అమ్మకాలు చేపట్టవద్దని కోరారు. అలాగే వివాహ వేడుకలు, శుబకార్యాలలో సాంప్రదాయమైన అరటి ఆకులు వాడాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు, పాఠశాల ఉపాధ్యాయులు హెూంగార్డు శ్రీనివాసరావు, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయా వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు స్టోరీ రైటింగ్

భీమునిపట్నం: 52వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా భీమిలి శాఖా గ్రంధాలయంలో జూనియర్స్,సబ్ జూనియర్స్, సీనియర్స్ కేటగిరీలలో విద్యార్థిని ,విద్యార్థులకు స్టోరీ రైటింగ్ పోటీలు నిర్వహించినట్లు గ్రంధాలయాధికారి వి.వి.జి.యస్ శంకర్రావు చెప్పారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ఈనెల 20 వతేదీన బహుమతులు అందజేయనున్నట్లు ఆయన చెప్పారు.

## అనాథ బాలల సంరక్షణ కేంద్రంను సందర్శించిన డిగ్రీ కళాశాల విద్యార్థులు



భీమునిపట్నం: స్థానిక ఎస్.వి ఎల్.ఎన్.ఎస్. ప్రభుత్వ కళాశాల ఆంగ్ల విభాగ అధ్యాపకురాలు డాక్టర్ జి నాగలక్ష్మమ్మ మరియు డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు శనివారం ఫీల్డ్ ట్రిప్ లో భాగంగా భీమిలి మండలం గొల్లల తాళ్ళవలస లో ఉన్న మన కుటుంబం చారిటబుల్ ట్రస్ట్ అనాదబాలల సంరక్షణ కేంద్రం ను సందర్శించారు,అనాద పిల్లలకు బిస్కట్స్ పండ్లు పంపిణి చేశారు.అలాగే కళాశాల ఆంగ్ల విభాగ అధ్యాపకురాలు డాక్టర్ జి నాగలక్ష్మమ్మ ఈ కేంద్రం కు టివి,గ్యాసే స్టవ్ ,ఫ్యాన్ ,కుక్కర్ అందజేశారు.

## నేడు ఉచిత హోమియో శిబిరం

భీమునిపట్నం: స్థానిక డచ్ రోడ్డు లో ఉన్న కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఆధ్వర్యంలో నేడు ఉచిత హోమియో శిబిరం నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి తెలిపారు.ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అన్ని రకాల వ్యాధులకు డాక్టర్ లు రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఉద యం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకూ ఈ కార్య క్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భీమిలి పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## హేమలతకు డివిజన్ స్థాయి రెండో బహుమతి

కోటవురట్ల: బాలల దినోత్సవం సందర్భంగా పిఆర్‌టియూ డివిజన్ ఆధ్వర్యంలో 10 రోజుల పాటు నిర్వహించిన ప్రతిభా పోటీల్లో పద్య పఠనం విభాగంలో యండపల్లి ఎంపియూపి పాఠశాలకు చెందిన గుడివాడ హేమలత రెండో బహుమతి సాధించింది. ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్, పిఆర్‌టియూ జిల్లా అధ్యక్షులు డిజి.నాధ్ చేతుల మీదుగా విద్యార్థిని బహుమతి అందుకుంది.

# చోడవరం లక్ష్మిదేవిపేటలో ఎమ్మెల్యే ధర్మశ్రీ ఆకస్మిక పర్యటన

**- పారిశుధ్యంపై అసంతృప్తి - తక్షణం మెరుగుపరచాలని అధికారులకు ఆదేశం**
**- అర్హులందరికీ స్థలాలు, ఇళ్ల మంజూరుకు చర్యలు**


లక్ష్మీదేవిపేటలో సమస్యలపై స్థానికులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : చోడవరం పట్టణంలోని లక్ష్మీదేవిపేట, తామర చెరువువీధి తదితర ప్రాంతాలను స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అధికారులతో కలసి శనివారం ఆకస్మిక పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా వీధులలోని ఇంటింటికీ వెళ్ళి స్థానిక సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఉషోదయ విద్యా సంస్థ సమీ పంలో రహదారిపై పారిశుధ్యం అధ్వాన్నంగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణం మెరుగుపరచే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే రోడ్డు పక్కన ఖాళీ స్థలాలలో తాత్కాలిక నివాసాలు ఏర్పరచుకున్న వారి ఆక్రమణలు తొలగించి, అర్హులైన వారికి ఇళ్ళ స్థలాలలు మంజూరు చేసి గృహనిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు లబ్దిదారులకు బరోసా ఇచ్చారు. ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు గృహ నిర్మాణం చేపట్టిన అనంతరం ఆక్రమణలు తొలగించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో దుర్గా శ్యామ్ సుందర్, ఈవోపిఆర్‌డి చైతన్య, హెల్త్ ఇనస్పెక్టర్ నారాయణరావు, వై.సిపి పట్టణశాక అధ్యక్షులు పుల్లేటి వెంకటరావు, ఓరుగంటి నెహ్రూ, ఉప్పల బాబు, జ్యోతుల రమేష్, ఎన్.దేముడు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో మరణించిన ఆటోడ్రైవర్ వారి కుటుంబాలకు ఆటో యూనియన్ ఆర్థిక చేయూత



అనంతగిరి : అనంత గిరిలో గురువారం రాత్రి ప్రమాదానికి మరణించిన ఆటో డ్రైవర్ కుటుంబానికి బొర్రా జంక్షన్, ఆటో యూనియన్ వారి చేతుల మీదుగా కుటుంబాలకు బాసటగా భాధిత కుటుంబాలకు 6 వేల రూపాయలు శనివారం ఆర్థిక సాయం అందచేసినట్లు యూనియన్ అధ్యక్షులు శెట్టి రాజు తెలిపారు.

ఇటీవల ప్రమా దంలో మరణించిన ఆటో డ్రైవర్ గంగన్న దహన సంస్క రణ నిమిత్తం యూని యన్ తరఫున వారి కుటుంబాలకు అందించినట్లు అధ్యక్షుడు శెట్టి రాజు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి తులసిరామ్, కొర్రా సింహాద్రి సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సారిపల్లి సంతోష్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలియజేసిన పలువురు ప్రముఖులు**



సీతంపేట : ఉత్తర నియొజకవర్గం స్థానిక 13 వార్డు వైస్సార్సీపీ యువనాయకుడు సారిపల్లి సంతోష్ జన్మదినవేడుకలు మధురా నగర్ జీవీఎంసీ హైస్కూల్ లో విద్యార్థి, విద్యార్థునల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో వైస్సార్సీపీ ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కె.కె.రాజు, వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు, ఏసీపీలు కింజరాపు ప్రభాకర్, త్రినాథ్(సిటీ టాస్క్‌ఫోర్స్), వార్డు అద్యక్షులు సారిపల్లి గోవింద్, అంతకాపల్లి మాజీ సర్పంచి చొక్కాకుల గోవింద, స్కూల్ ప్రధానోపాధ్యాయుడు కృష్ణ, సారిపల్లి గంగరాజు, స్థానిక యువత అధికసంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష అట్టలు (రైటింగ్ పాడ్స్) మరియు జామెంట్రీ బాక్సులు, స్వీట్లు పంపిణీ చేశారు.

# మైనారిటీ ఆస్తుల అన్యాక్రాంతం తగదు

**ప్రజాసంఘాల డిమాండ్**



కాకినాడ : రాష్ట్రంలో మైనార్టీ ఆస్తుల అన్యాక్రాంతం అవుతున్నాయని, వాటి సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. స్థానిక సుందరయ్య భవన్‌లో ప్రజా సంఘాల ప్రతినిధులు శనివారం పాత్రికేయులతో మాట్లాడారు. కాకినాడ సీబీసీఎన్‌సీకి చెందిన సీబీఎం పాఠశాల భూములు సర్వే నెంబర్ 5 ,7లలో గల 7 ఎకరాల 25 సెంట్లు ట్రస్ట్ ఆస్తులు అన్యాక్రాంతం చేయరాదని కాకినాడ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ డా.బి.లక్ష్మీనారాయణ ఇటీవల ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా జరిగిన రిజిస్ట్రేషన్ లను రద్దు చేసి ట్రస్ట్ పేరుపై నమోదు చేయాలని కాకినాడ సబ్ రిజిస్ట్రార్‌ను ఆదేశించారన్నారు. ఓఎస్.390/ 2017దాఖలైన సూట్‌లో కోర్ట్ ఇచ్చిన ఆదేశాలు క్రైస్తవ మైనార్టీ ఆస్తుల రక్షణకు దోహదపడతాయని తెలిపారు.మత సంస్థలకు చెందిన ఆస్తులు అమ్మాలన్నా, 21సంవత్సరాలకు మించి లీజుకు ఇవ్వాలన్న ముందుగా కోర్టు అనుమతి ఉండాలని భారత ట్రస్ట్ చట్టం 1882 సెక్షన్ 36 వెల్లడిస్తోందన్నారు. 1990లో చివరిసారిగా సీబీసీఎన్‌సీ రికార్డు రెన్యూవల్ చేసినట్లు జిల్లా సొసైటీ రిజిస్ట్రార్ కోర్టుకు వెల్లడించారని తెలిపారు. 1990 తర్వాత జరిగే ఎటువంటి అమ్మకాలు, లీజులు చెల్లవని,అలాగే జిల్లా రిజిస్ట్రార్ గుర్తించిన గవర్నింగ్ బాడీ ఉనికిలో లేదన్నారు. అటువంటప్పుడు 2009లో కర్రి రామచంద్రా రెడ్డి, కర్రినిర్మల 5669గజాల స్థలాన్ని కొనుగోలు చేశామని చెప్పడంలో అర్థం లేదన్నారు. పైగా సీబీసీఎన్‌సీ బ్యాంక్ ఖాతాలో ఒక్క రూపాయి కూడా జమకాలేదన్నారు.కర్రి రామచంద్రా రెడ్డి, నిర్మలకు స్థలాన్ని అప్పగించాలని ఏ కోర్టు ఆదేశాలు ఇవ్వలేదని తెలిపారు. అయినప్పటికీ కోర్టు ఆదేశాలు ఉన్నాయని,పోలీసుల సహాయం తో వివాదాస్పద స్థలంలోకి ప్రవేశించారని,కోర్టు ఆదేశాలు లేనప్పటికీ పోలీసులు రావడంపై విచారణ జరిపించాలని కోరారు.బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సీబీసీఎన్‌సీకి రెన్యూవల్ జరిగిందని ప్రకటించేవరకు రాష్ట్రంలో 7జిల్లాల్లోని ట్రస్ట్ ఆస్తులు, రికార్డులు ప్రభుత్వ స్వాధీనంలో ఉంచాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఎన్‌సీహెచ్. అజయ్ కుమార్, సీపీఐ సలీల్, అఖిల భారత ఫార్వార్డ్ బ్లాక్ అయినపురపు సూర్యనారాయణ సీపీఐ(ఎమ్మెల్)జి. ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా స్వేచ్ఛను కాపాడుకోవాలి

**నర్సీపట్నం టౌన్ సిఐ స్వామినాయుడు**


విజేతలకు బహుమతులు అందజేస్తున్న సిఐ స్వామినాయుడు

నర్సీపట్నం : పత్రికా స్వేచ్ఛను కాపాడటం అందరి బాధ్యత అని నర్సీపట్నం టౌన్ సిఐ స్వామినాయుడు అన్నారు. శనివారం నర్సీపట్నం శ్రీవిద్య జూనియర్, డిగ్రీ కళాశాలలో ఏపియుడబ్ల్యూజె విశాఖ రూరల్ యూనిట్, నర్సీపట్నం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏపియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు సిహెచ్‌బిఎల్.స్వామి అధ్యక్షతన జరిగిన జాతీయ పత్రికా దినోత్సవ వేడుకల్లో నర్సీపట్నం టౌన్ సిఐ స్వామినాయుడు ముఖ్య అతిధిగా హాజరై ప్రసం గించారు. పత్రికా వ్యవస్థను కాపాడుకోవడం ప్రజల బాధ్యత అన్నారు. మీడియా స్వేచ్ఛ ఎక్కడైతే ఉంటుందో అక్కడ ప్రజాస్వామ్యం బలంగా ఉంటుందన్నారు. సమాజంలో జరిగే అనేక అంశాలను పరిశీలిస్తు కథనాలను అందించే పత్రికా వ్యవస్థ సమాజానికి మూలస్తంభం అన్నారు. విద్యార్ధులు అన్ని రంగా లతో పాటు మీడియా వ్యవస్థలో మంచి, చెడుల పట్ల అవ గాహన పెంచుకోవాలన్నారు. అనంతరం మీడియా స్వచ్ఛ పాలకుల బాధ్యత అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలు శ్రీవిద్య, పావని, ఆర్యలకు సిఐ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ గిరిబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.చినబాబు, పాత్రికేయులు, కళాశాల కరస్పాండెంట్ సత్య వాణి, శ్రీవిద్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నానాజీ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, కళాశాల డైరెక్టర్ దొరబాబు, విద్యార్ధులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్టార్ కిడ్స్‌లో అలరించిన పౌష్టికాహార వారోత్సవం



నర్సీపట్నం : నర్సీపట్నం శ్రీచైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలకు చెందిన స్టార్ కిడ్స్‌లో పౌష్టికాహార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ప్రముఖ వైద్యులు పెట్ల రామచంద్రరావు ముఖ్య అతిధి, న్యాయనిర్ణేతగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించిన డాక్టర్ రామచంద్రరావు మాట్లాడుతూ చిన్న పిల్లలకు పౌష్టికాహారం వల్ల అవగాహన కలిగే విధంగా సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం సంస్థ ప్రిన్సిపాల్ మండ సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ విద్యార్ధులు కార్బోహైడ్రేట్లు ప్రోటినులు, ఫాట్స్ తగు మోతాదుల్లో తీసుకొన్నప్పుడే సరైన దేహదారుఢ్యం ఏర్పడుతుందని, అందుకుగాను వారం రోజుల నుండి ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇన్‌చార్జ్ పడాల సత్యప్రభ చిన్నారులకు కూరగాయలు, పండ్లు, మొలకెత్తే విత్తనాలు తినడం వల్ల వచ్చే లాభాలు వివరించారు. తల్లులకు పౌష్టికాహార వంటల పోటీ నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. వివిధ కూరగాయల ఆకృతుల్లో విద్యార్థుల వేషధారణ చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నాగమైథిలి, సరస్వతిలతో పాటు పూర్వ ప్రాథమిక ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 18న ఆర్డీనరీ లక్ష్మీపురం వాలంటరీ పోస్టుకు ఇంటర్వ్యూలు

నర్సీపట్నం : నర్సీపట్నం మండల పరిధిలో గల ఆర్డినరీ లక్ష్మిపురం గ్రామ పంచాయతీ గ్రామ వాలంటరీ7 పోస్టు ఖాళీగా ఉన్నందున గ్రామ పంచాయతీ పరిధిలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్ధులు ఈ నెల 18న మధ్యాహ్నం 2 గంటలు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని నర్సీ పట్నం ఎంపిడిఒ ఎన్.జయమాధవి తెలిపారు. అన్ని ఒరిజినల్ ధృవపత్రాలైన 10వ తరగతి, తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు, కులధృవీకరణ పత్రం ఒక సెట్టు జెరాక్స్‌తో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు.

# ఘనంగా గౌరీ పరమేశ్వరుల అనుపు మహోత్సవం

**- భారీగా సారెను సమర్పించిన భక్తులు**



దేవరాపల్లి : మండల కేంద్రంలోని రామాలయం వద్ద నెలకొల్పిన పున్నమి గౌరీ పరమేశ్వరుల నెల రోజుల పండుగ శనివారంతో ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా గౌరమ్మ మహోత్సవాన్ని భారీగా నిర్వహించారు. స్థానిక కోదండరాం యూత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవంలో భాగంగా మధ్యాహ్నం నాలుగు గంటలకు అమ్మవారికి భక్తులు సారీ, చీర, సమర్పించి, భారీగా ఊరేగించారు. అత్యంత వైభవంగా సాగే ఈ ఉత్సవాలను మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర్ రావు ప్రారంభించారు. అనంతరం రాత్రి గ్రామ పురవీధులలో అమ్మవారి అనుపు మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో వరదపురెడ్డి సింహాచలం నాయుడు, ఎల్లేటి కరుణాకర్ రావు, వరదపురెడ్డి లలిత నాయుడు, కర్రీ సత్యం, వేచలపు అప్పలనాయుడు, పరవాడ రవి, గండేపల్లి సత్యనారాయణ, తదితరులు ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలకు నాణ్యత లేని గుడ్లు సరఫరా చేస్తే కాంట్రాక్టర్ పై చర్యలు తప్పవు

**- అంగన్వాడీ కేంద్రంలో గ్రోత్ మోనేటింగ్ శాత శాతం పూర్తీ చేయాలి**
**- వర్కర్లు లబ్ది దారులతో స్నేహ భావంతో మెలగాలి**
**- జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారిణి సీతామహాలక్ష్మి**



విశాఖసిటీ : అంగన్వాడీ కేంద్రాలకు సరపర అవుతున్న కోడి గుడ్ల సరపర లో నాణ్యత పాటించకపోతే సంబందిత కంట్రాక్టర్ పై చర్యలు తప్పవని జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారిణి శీత మహాలక్ష్మి పేర్కొన్నారు. ఈ మేరకు ఆర్‌అండ్‌బి కూడలి వద్ద నున్న శిశు సంక్షేమ శాఖ అర్బన్ - 1 కార్యలయంలో 5 సెక్టార్లకు సంబందించి అంగన్వాడీ కార్యకర్తలతో ప్రాజెక్ట్ సమవేశం నిర్వహించిన ఆమే అంగన్వాడీ కేంద్రాలకు అందుతున్న కోడి గుడ్ల సరపర పై ఆరాతీశారు. కేంద్రాలకు సరపర అవుతున్న కోడి గుడ్లు ఎలా ఉంటున్నాయని నేరుగా లబ్ధిదారులను అడిగి తెలుసుకోవాలని సి.డి.పి.ఓ కు సూచించారు. ఈ సందర్బంగా అమె మాట్లాడుతూ ఇప్పటికే అర్బన్ -1 పదిది కి సంబందించి ఒక సెక్టార్ లో 2500 కోడి గుడ్లు పాడైనట్లు తన ద ృష్టికి వచ్చిందన్నారు . ఇప్పటికే అందుకు సంబందించి కంట్రాక్టర్ బిల్ నిలిపి వేయడం జరిగిందన్నారు. సెక్టర్ ల వారీగా రోజు కు ఎన్ని గుడ్లు పాడవుతున్నాయి అన్న విషయాన్ని తనకు నివేదిక సమర్పించాలని సంబందిత సెక్టర్ సుపర్ వైజర్ లకు ఆదేశించారు . ఇకపై ప్రతి అంగన్వాడి కేంద్రంలో నిత్యం లబ్ది దారులకు అందిస్తున్న గుడ్లు పాడైనట్లు గుర్తిస్తే తక్షణం అంగన్వాడి కేంద్రం పరిది లో వున్న సి.డి.పి.ఓ కు పాడైన గుడ్లు ఫొటో తీసి పిర్యాదు చేయాలని పాడైన గుడ్డు స్థానంలో లబ్ది ధారునికి మరొక గుడ్డు ఇవ్వాలని సూచించారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో విజిటింగ్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి.

ఇకపై ప్రతి అంగన్వాడి కేంద్రంలో విజిటింగ్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని కార్యకర్తలకు సూచించిన ఆమే కేంద్రం పనివేళల్లో ఎవరెవరు వస్తున్నారు, కేంద్రానికి గుడ్లు ఎ సమయానికి తెస్తున్నారు , కేంద్రానికి అదికారులు ఎప్పుడు సందర్శించారు అదికారులు ఏవిషయాలను వివరించారు అన్న విషం పై పుర్తి అవగహన అంగన్వాడి వర్కర్ కు ఉంటుందని అన్నారు . అలాగే గ్రోత్ మోనేటింగ్ శాత శాతం ఎప్పటికప్పుడు పుర్తి చేయాలని వివరించారు . అదేవిదంగా అంగన్వాడి కేంద్రాలకు వస్తున్న చిన్నారులు , గర్బిణి , బాలింతలు స్థానికులతో స్నేహ బావంతో మెలగాలని ఎప్పటికపుడు కేంద్రాలకు వస్తున్న చిన్నారుల ఆరోగ్య స్థితి గతులపై ద ృష్టి సారించి చిన్నారుల తల్లి దండ్రులకు వివరించాలని తెలిపారు . గ ృహ సందర్శన ద్వార ఎప్పటికపుడు గర్బిణి , బాలింతల ఆరోగ్య పరిస్థితిని సమీక్షిస్తూ నివేదిక ఆన్ లైన్ యాప్ ద్వార నమోదు చేసుకోవాలని పలు సూచనలు చేసారు .

కార్యక్రమంలో ఐ .సి.డి.ఎస్ అర్బన్ -1 సిడిపిఓ ఎస్ .పద్మవతి , సూపర్ వైజర్ లు మానస, రాజేశ్వరి, శ్రవంతి వేనేసా.వరలక్ష్మి పెద్ద సంఖ్యలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులుకు అన్నదానం-విశేషస్పందన



పరవాడ:జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు లంకెలపాలెం జంక్షన్ లో శనివారము డొక్కాసీతమ్మ పేరు మీద భవన నిర్మాణ కార్మికుల కొరకు అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమానికి కార్మికులునుండి విశేషస్పందన లభించింది.ప్రజలుఅందరూ ఈ అన్నసమారాధనలో పాల్గొన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో జనసేన అధికార ప్రతినిధులు శివ శంకర్ ,బొలిశెట్టి సత్యనారాయణ, దుళ్ల రామునాయుడు ,సర్వసిద్ధి సన్యాసి రాజు ,మోటూరి సన్యాసి నాయుడు ,బొద్దపు శ్రీను వాసుకాసులు, త్రినాద్, భవన నిర్మాణ కార్మికులు,జనసైనికులు తధీతర్లు పాల్గొన్నారు.

## హిందీ పరీక్షల ఫీజు చెల్లింపునకు డిసెంబర్ 15

భీమునిపట్నం : దక్షిణ బారత హిందీ ప్రచార సభ చెన్నయి వారు నిర్వహిస్తున్న హిందీ పరీక్షలకు ఎతువంటి అపరాధ రుసుము లేకుండా పరీక్షలకు డిసెంబర్ పదిహేను లోపు పరీక్ష ఫీజు చెల్లించి సబంధిత దరఖాస్తును నింపి అందజేయాలని అదర్స్ హిందీ ప్రేమీ మండలి అద్యక్షులు కె.ఎస్.ఆర్ కృష్ణారావు, గౌరవ అద్యక్షులు గంటా. నూకరాజు లు తెలిపారు.

ఈ పరిక్షలకు ఉచిత శిక్షణా తరగతులు రెండవ శనివారం,ఆదివారం మరియు ప్రభుత్వ సెలవుల్లో తరగతులు నిర్వహిస్తామని కృష్ణారావు తెలిపారు.

## చోడవరంలో ఉత్సాహంగా గ్రంధాలయ వారోత్సవాలు

చోడవరం-చోడవరం పట్టణంలోని కోఆపరేటివ్ కోలనీలోని శాఖా గ్రంధాలయంలో 52వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. వారోత్సవాలలో భాగంగా 3వ రోజు శనివారం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు వాతావరణ కాలుష్యం నివారణ, స్వచ్ఛ భారత్‌లో విద్యార్థుల పాత్ర అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంధాలయాధికారిణి ఎం.ఎస్.ఎల్.జోగీశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు లత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫ్యాక్టరీ ఏవో చంద్రశేఖర్‌రెడ్డికి ఘన సత్కారం

చోడవరం-గోవాడ షుగర్ ఫ్యాక్టరీలో పని చేసి ఇటీవల పదవీ విరమణ పొందిన ఏవో బి.చంద్రశేఖర్‌రెడ్డిని ఫ్యాక్టరీ ఎం.డి.వి.సన్యాసినాయుడు, షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ గుర్తింపు యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రాయి సూరిబాబు, శరగడం రామునాయుడు తదితరులు శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రవి, దేవరపల్లి నరసింహారావు, వేగి నాగరాజు, ఫ్యాక్టరీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఏవోగా రమణమూర్తి బాధ్యతలు స్వీకరణ

చోడవరం-గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఏవోగా పప్పల రమణమూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన బి.చంద్రశేఖర్ రెడ్డి ఇటీవల పదవీ విరమణ పొందగా ఆయన స్థానంలో రమణ మూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ కార్మిక యూనియన్ నాయకులు, కార్మికులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## వాలంటీర్లకు ఇంటర్వ్యూలు

గొలుగొండ: గొలుగొండ మండల కేంద్రంలో ఈవోపిఆర్‌డి ప్రభాకరరావు శనివారం వాలంటరీ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. పాతూరు 2, పాకలపాడు 1 పోస్టులకు ఆయన ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

# ఘనంగా వరల్డ్ జర్నలిజం దినోత్సవం

విశాఖపట్నం: స్థానిక డా లంకపల్లి బుల్లయ్య కళాశాల బ్లాక్ 8 సమావేశమందిరంలో శనివారం వరల్డ్ జర్నలిజం దినోత్సవం పురస్కరించుకొని కళాశాల జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో టైమ్స్ ఆఫ్ ఇండియా దినపత్రిక స్పెషల్ కరస్పాండెంట్ మిస్ రేష్మాజైన్ ముఖ్య వక్తగా పాల్గొని జర్నలిస్టు గా తన అనుభవాలను గురించి మాట్లాడుతూ, తాను జర్నలిస్టు గా తన వృత్తిని కోరుకొని కాకుండా అదృష్టవశాత్తు ప్రారంభించి, ఇంగ్లీష్ దినపత్రికలో ఎక్కువగా యువత సాధించిన అనేక విజయాలను ఆర్టికల్స్ గా ప్రచురించడం ద్వారా వారికి ప్రాచుర్యం కల్పించడమే కాకుండా తన పత్రికా రచన లో విశేష అనుభవం సాధించడానికి అవసరమైన కృషి చేసానని, గత పది సంవత్సరాలుగా ఒక ఆంగ్ల పత్రిక లో వ్రాసిన ఆర్టికల్స్ బహుళ ప్రాచుర్యం పొందడమే కాకుండా తన ఆర్టికల్స్ అన్ని పరిశోధన పూర్వక మైనవని, ముఖ్యంగా బలహీన వర్గాల వారిలో కూడా నిబిడీకృతమైన కళాకారులు, వివిధ వృత్తులు చేస్తున్నవారిని సమాజానికి పరిచయం చేయడం, కొన్ని కీలక మైన ప్రాముఖ్యత కల సామాజిక సమస్యల్ని ఇటు ప్రజల దృష్టిలో అటు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి సాహసించానని, మార్కెట్ లో లభించే వివిధ ఆహార పదార్థాలు, పానీయాలు తదితర అంశాలపై వినియోగదారుల కోసం హెచ్చరిక పూర్వక వ్యాసాలు వ్రాసానని , రహదారులు, ప్రధాన మురుగు నీటి కాల్వల నిర్లక్ష్య నిర్వహణ పై సంభందిత అధికారుల కు వివరాలు అందించా నని, స్మార్ట్ నగరమైన విశాఖపట్నం లో ప్రధాన ఆకర్షణ బీచ్ రోడ్, దాని సక్రమ నిర్వహణ కోసం విశిష్టమైన సూచనలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి సాహసించానని, ప్రపంచం మీ ముందుఅనే శీర్షికతో ఇతర దేశాల లో లబ్ధప్రతిష్టులైన మన విశాఖ ప్రజలు సాధించిన అనేక విజయాలను ఆర్టికల్స్ గా ప్రచురించడం జరిగింది అని, గుంటూరు లో జరిగిన ప్రపంచ మహిళా సమావేశంలో ఉత్తమ యువ మహిళా జర్నలిస్టు గా పురస్కారం అందుకున్నానని తెలిపారు. జర్నలిజం కోర్సు చదువుతున్న విద్యార్థులకు ఇష్టపడి కష్టపడి చదివి జర్నలిస్టు గా సమాజాన్ని జాగృతం చేయాలని, ఈరోజు ల లో జర్నలిస్టుల వృత్తి ప్రశంసా పూర్వకంగా ఉందని, సమాజం జాగృతమవ్వాలంటే జర్నలిస్టు ల పాత్ర మిక్కిలి ప్రాధాన్యత ను కలిగి ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల జర్నలిజం విభాగం అధిపతి బోనికా దాస్, స్కిల్ డెవలప్మెంట్ అసిస్టెంట్ డీన్ డాక్టర్ వి రాధాదేవి, జర్నలిజం కోర్సు చదువుతున్న విద్యార్థులు, అధ్యాపకులు, మీడియా కోఆర్డినేటర్ పిళ్ళా రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలతో సతమతమవుతున్న పి.హెచ్.సిలపై దృష్టి సారిస్తాం

### డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ కె విజయలక్ష్మి వెల్లడి

### డిసెంబర్లో మరొకమారు మిషన్ ఇంద్రధనస్సు ప్రారంభిస్తున్నట్లు ప్రకటన



నర్సీపట్నం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో లో ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్ నర్సులు ,మందుల కొరత వంటి సమస్యలను త్వరలోనే అధిగమిస్తామని డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ కె విజయలక్ష్మి తెలిపారు. శనివారం నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో 18 పిహచ్సి ల పరిధిలో ఉన్న డాక్టర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రస్తుతం ఉన్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. వైయస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా ఎంతమంది అర్హులనుగుర్తిం చచారో అనే విషయం సమీక్షించారు.

డిసెంబర్ నెలలో మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం మరొకమారు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో కేవలం మూడు జిల్లాలు మాత్రమే ఎంపిక కాబడినట్లు ఆమె గుర్తు చేశారు. పాయకరావుపేట లో శిధిలమైన పీ హెచ్ సి త్వరలోనే స్థానిక శాసన సభ్యులుని కలిసి సమస్య పరిష్కరిస్తామన్నారు. అత్యవసర మందులు లోకల్ కొనుగోలు విషయంలో సెంట్రల్ డ్రగ్ స్టోర్ నుండి అనుమతులు పొందాలన్నారు. నెలకు నాలుగు వేలు తీసుకుంటున్న మరిడి 10 నెలలు లో ఒక్కసారి కూడా ఆస్పత్రికి వారు రావడంలేదని ఆమె దృష్టికి వైద్యులు తెచ్చారు. ల్యాబ్ టెక్నీషియన్లు లేనిచోట్ల హిమోగ్లోబిన్ పరీక్షలను నిర్వహించేందుకు మెడల్ ఖచ్చితంగా బాధ్యత వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్యాలయ సిబ్బంది హెల్త్ ఎడ్యుకేటర్ సత్యవతి, హెల్త్ సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో మేలు




విశాఖపట్నం: యువ స్వయం ఉపాధి ద్వారా అనుకున్న మార్గాన్ని చేరుకునేందుకు ఆన్‌లైన్ బిజినెస్(యాప్) ఎంతగానో దోహదపడుతుందని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ అన్నారు. వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో జిప్సే-ఇ-టైలరింగ్ యాప్‌ను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత తమ కాళ్లపై తాము నిలబడేందుకు స్వయం ఉపాధి ఆన్‌లైన్ ప్రారంభించడం అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో అవినాష్ అండ్ బృందం, ఓబుల్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి కలశాల ఉరేగింపు



విశాఖ సిటీ : రైల్వే క్వార్టర్స్ లోని కోదండ రామాలయం శ్రీ హరిహరాత్మజ అన్నదాన చారిటబుల్ ట్రస్ట్ల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం అయ్యప్ప స్వామి నీళ్ల కలశాల ఊరేగింపును అయ్యప్ప మాలధారులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు రమణమూర్తి గురుస్వామి మాట్లాడుతూ స్వామివారి ఆభరణాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పిస్తున్నామన్నారు. నలభై ఒక్క రోజుల పాటు మాల దారులకు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కోరాడ అప్పారావు, శ్రీను, లక్ష్మీనారాయణ, కోటేశ్వరరావు, పెద్ద ఎత్తున అయ్యప్ప స్వామి మాల దారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



**విశాఖ ఉత్తర నియోజకవర్గం 32వార్డు అక్కయ్యపాలెం,80ఫీట్ రోడ్డు, శ్రీశ్రీశ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామివారి గుడి వద్ద అన్నసమారాదన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని స్వామివారిని దర్శించుకొని అన్న వితరణ చేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాణాల శ్రీను,ముత్యం సూర్యారావు,కొణతాల రేవతిరావు తదితరులు పాల్గొన్నారు**

# అవయవదానంతో పునర్జన్మ



విశాఖపట్నం: మూడు దశాబ్దాల పాటు ఢిల్లీ లో జె కె టైర్స్ కంపెనీ ఎక్సపర్ మేనేజర్ గా విధులు నిర్వహించిన యం రాధ కృష్ణ (75) పదవి విరమణ అనంతరం 2003 నుండి మాధవ ధార లో సెటిల్ అయ్యారు..పుస్తక ప్రియుడు .గ్రంధాలయ నిర్వహకులు.వాకర్స్ క్లబ్ డైరెక్టర్ అయిన రాధా కృష్ణ తన భార్య శేషు మణి తో కలిసి మరణానంతరం నేత్ర,శరీర దానం చేస్తూ ఒప్పంద పత్రం ( విల్లింగ్ లెటర్ ) వ్రాసి ఇచ్చారు.ఇటీవల మరణించిన రాధ కృష్ణ నుండి కార్నియా మోహిసిన్ ఐ బ్యాంక్ వారికి, పార్థివ దేహాన్ని ఆంధ్రా మెడికల్ కాలేజీ అనాటమీ వారికి పరిశోధనల నిమిత్తం అందజేయుట జరిగింది..వీరి కి భార్య,ఒక కూతురు,ఒక కుమారుడు కలరు..పెద్ద సంఖ్యలో వాకర్స్ క్లబ్ సభ్యులు,కుటుంబ సభ్యుల ఆధ్వర్యం లో సావిత్రి బాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ లు కె. త్రిపుర సుందర్, జె. రామప్రభు, అనాటమీ హెచ్ ఓ డీ డాక్టర్ రవీంద్ర కిషోర్ లకు అప్పగించటం జరిగింది.వాజూవషి స్పెక్ట్ చైర్ పర్సన్ గూడూరు సీతామహాలక్ష్మీ, ఏ ఎం సీ ప్రిన్సిపాల్ డాక్టర్ పీ వీ సుధాకర్ లు రాధా కృష్ణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం మరియు వారి గొప్ప నిర్ణయానికి ధన్య వాదాలు తెలియ చేశారు

## స్వర్గీయ డొక్కా సీతమ్మ ఆహార శిభిరానికి విశేష స్పందన

గాజువాక: జీవీయంసీ 50వ వార్డు వికాస్‌నగర్ స్టేడియం వద్ద జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు వార్డు జనసేన మహిళా నాయకురాలు రెయ్యిరత్నం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకోసం ఏర్పాటు చేసిన స్వర్గీయ డొక్కా సీతమ్మ ఆహార శిభిరానికి విశేష స్పందన వచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర జనసేన పిఏసి మెంబర్ కోనతాతారావు పాల్గొని ప్రారంభించి, భవన నిర్మాణ కార్మికులకు ఆహార పదార్దాలను అందజేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు వైకాపా ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని, అర్థంకాని విధానాలతో ఇసుకను అందుబాటులోకి తేకపోవడం వలన భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడి, ఆత్మహత్యలను చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. ప్రభుత్వం తక్షణమే భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేసారు. జనసేన పార్టీ భవన నిర్మాణ కార్మికులకు సమస్య పరిష్కారం అయ్యేంతవరకు అండగా ఉంటుందని అన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు డొక్కాసీతమ్మ పేరుమీద రెండురోజులుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వార్డు జనసేన నాయకురాలు రెయ్యిరత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరిపిల్లి నూకరాజు, జాగారపు శ్రీను, ముసలయ్య, కంబాల సాయికుమార్, రామారావు, దినేష్, సతీష్, సురేష్, లక్ష్మయ్య, జయకుమార్, పండు, హరి, షణ్ముక్; యం.వంశీ, అధిక సంఖ్యలో భవననిర్మాణ కార్మికులు , జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్‌సి ఓల్డేజ్ హోమ్‌ను సందర్శించిన మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు



రావులపాలెం: నక్షత్ర స్కూల్లో సిఎమ్ కప్ నెట్ బాల్ పోటీలను ప్రారంభించడానికి విచ్చేసిన టూరిజం కల్చర్ & యూత్ అడ్వాన్స్‌మెంటు శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, శాసనసభ్యులు, పియుసి చైర్మన్ చిర్ల జగ్గిరెడ్డితో కలసి స్థానిక సిఆర్‌సి ఓల్డేజ్ హోమ్‌ను సందర్శించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రావులపాలెంలో సుమారు 50 లక్షలతో మినీ ఆడిటోరియం నిర్మిస్తామని, అలాగే మందపల్లి, రావులపాలెం, వాడపల్లి, ర్యాలి, బొబ్బర్లంక గ్రామాలను కలుపుతూ టూరిజం బస్ వేసి ఈ ప్రాంతంలో గల ప్రకృతి అందాలను వీక్షించే అవకాశం కల్పిస్తామన్నారు. ఆత్రేయపురం వాడపల్లిలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఈఓ ముదునూరి సూర్యనారాయణరాజు మేళతాళాలతో, వేద మంత్రోచ్చారణల నడుమ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిలను పూర్ణకుంభంతో స్వాగతం పలకగా స్వామి వార్ని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ విశిష్టతను తెలిపి స్వామి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేసారు.

# విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి
## మంత్రులు శ్రీనివాసరావు, కన్నబాబు



రావులపాలెం: రాష్ట్రంలో ప్రైవేటు స్కూళ్ళకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్ళ అభివృద్ధికి, క్రీడలను ప్రోత్సహించేందుకు పొరుగు రాష్ట్రాలకు ధీటుగా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పదంలో నడిపేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని రాష్ట్ర క్రీడల యువజన సర్వీసుల పర్యాటక శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్, వ్యవసాయ శాఖా మాత్యులు కురసాల కన్నబాబులు అన్నారు. శనివారం స్థానిక నక్షత్ర స్కూలు ఆవరణలో రాష్ట్ర పియుసి చైర్మన్ శాసన సభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అధ్యక్షతనలో జరిగిన సిఎమ్ కప్ రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర క్రీడల యువజన సర్వీసుల పర్యాటక శాఖామాత్యులు ముత్తంశెట్టి శ్రీనివాస్, వ్యవసాయ శాఖా మాత్యులు కురసాల కన్నబాబు, జిల్లా కలెక్టర్ మురళీధర్ రెడ్డి, ఎమ్మెల్యేలు జ్యోతుల చంటిబాబు, చెల్లుబోయిన వేణుగోపాల్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ముందుగా క్రీడా ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడా జ్యోతిని వెలిగించి, పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యను అందించేందుకు ముఖ్యమంత్రి నాడు, నేడు కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని, రానున్న అయిదేళ్ళలో విద్యారంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకే అమ్మఒడి, నాడు నేడు కార్యక్రమాలు మన ముఖ్యమంత్రి ప్రారంభించారన్నారు. గతంలో లేని విధంగా ప్రైవేటు పాఠశాలల్లో వలె ప్రభుత్వ పాఠశాలల్లో ప్లే గ్రౌండ్లు, క్లాస్‌రూమ్స్, ల్యాబ్స్‌ను ప్రహరీ గోడలు, టాయిలెట్స్ 15 వేల స్కూళ్ళలో వసతులు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. కురసాల కన్నబాబు మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలాంటి విద్యార్థుల ప్రతిభను చిన్న స్థాయి నుండి క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రోత్సాహకాలు అందించాలని, దేశంలోనే అత్యున్నత రాష్ట్రంగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దే విధంగా మనముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి క్రీడలను సైతం ప్రోత్సహించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో విద్యార్థులకు మంచి భవిష్యత్తును రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఏర్పాటు చేయబోతున్నారన్నారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు తరువాత విద్యార్థుల పట్ల ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం, నాడు నేడు కార్యక్రమం ప్రారంభించడం, విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు అవసరమని 13 జిల్లాలో 13 స్కూళ్ళను ఎంచుకొని ఆయా క్రీడలు నిర్వహించి విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో 13 జిల్లాల నుంచి 156 మంది పురుషులు, 156 మంది మహిళలు పాల్గొంటారని, 26 మంది మేనేజరు, 12 మంది కోచ్‌లు పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ క్రీడా పోటీలు ఈ నెల 18 వరకు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, పంచాయితీరాజ్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమల చేరుకున్న సిజెఐ జస్టిస్ రంజన్ గొగోయ్



తిరుమల : భారత ప్రధాన న్యాయమూర్తిగా ఎన్నో సంచలనాత్మకమైన తీర్పులు ఇచ్చి దేశ న్యాయవ్యవస్థలో సుస్థిర స్థానం సంపాదించుకున్న జస్టిస్ రంజన్ గొగోయ్, పదవీ విరమణ పొందనున్న తరుణంలో శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం ప్రత్యేక విమానంలో దేశ రాజధాని నుండి శ్నివారం సాయంత్రం తిరుపతి విమానాశ్రయం చేరుకున్నారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లాకు సంభందించిన న్యాయమూర్తులు, పరిపాలన అధికారులు సీజేఐ కు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. విమానాశ్రయం నుండి బయలుదేరిన ఆయన ముందుగా తిరుచానూరు ఆలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో సిజేఐ దంపతులకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించారు. అనంతరం పండితులు ఆశీస్సులు అందజేయగా టిటిడి జేఈఓ బసంత్ కుమార్ సీజేఐ కు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవారి దర్శనార్థం భారీ భద్రత నడుమ రోడ్డు మార్గంలో సీజేఐ తిరుమలకు బయలుదేరి శ్రీపద్మావతి అతిథిగృహం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా టీటీడీ అదనపు ఈఓ ధర్మారెడ్డి సీజేఐ కు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలుకగా, భద్రతా సిబ్బంది గౌరవ వందనం చేసారు. ఇవాళ్ రాత్రి అతిథిగృహంలో బస చేసి ఆదివారం ఉదయం సీజేఐ దంపతులు శ్రీవారిని దర్శించుకోనున్నారు.



దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా అస్సాం హౌస్‌లో నిర్వహించిన కమ్యూనికేషన్ అండ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ (సి అండ్ ఐటి) సమావేశంలో పాల్గొన్న ఏపీ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, అస్సాం అసెంబ్లీ స్పీకర్ హితేంద్రనాథ్ గోస్వామి, ఉత్తరాఖండ్ స్పీకర్ ప్రేమ్‌చంద్ అగర్వాల్, హిమాచల్ ప్రదేశ్ స్పీకర్ రాజీవ్ బిందాల్, పుదుచ్చేరి స్పీకర్ వి.పి. శివకొలాంతు.

# తెలుగు భాష కన్నతల్లి వంటిది
# ఇంగ్లీషు భావితరాలకు భవిష్యత్తు

## రత్నగిరిపై సామూహిక కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి



అన్నవరం (తూ.గో. జిల్లా): తెలుగు భాష కన్నతల్లివంటిదని, ఇంగ్లీషు భాష భావితరాలకు భవిష్యత్తు అని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారు తెలుగు భాష ఔన్నత్యాన్ని కొనియాడారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం రత్నగిరి కొండపై సుమారు 2 కోట్ల వ్యయంతో దేవస్థానం మాజీ పాలక మండలి సభ్యులు ఎం.ఎస్. రెడ్డి, అంజని దంపతులచే నిర్మించిన సామూహిక కళ్యాణ మండపాన్ని శనివారం విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారి అమృత హస్తములతో ప్రారంభించారు. ఈ సందర్భంగా శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై విశాఖ శ్రీ శారద పీఠం పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి హర్షం వ్యక్తం చేశారు. ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయానికి తన ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. భావితరాలు ముందుకు ఎదగడానికి ఇంగ్లీష్ ఎంతో అవసరమని.. దీంతో సామాన్య, పేద ప్రజల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నత స్థాయిలో రాణిస్తారని అభిలాషించారు. నేడు బతకడానికి, బతుకుదెరువుకు ఇంగ్లీష్ అవసరం ఉందని.. లేదంటే దేశ, విదేశాల్లో ఉన్న మన తెలుగు బిడ్డలు రాణించడం కష్టమవుతుందని. ఇంగ్లీషు భాష రానిచో విదేశాల్లో ఎలా బతుకుతారనే సందేహం వెలిబుచ్చారు. ఇంగ్లీష్ భాషలో ప్రావీణ్యం సంపాదించనందునే ఏపీ, తెలంగాణకు చెందిన వారు ఎందరో దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు. అయితే అమ్మా అని పిలవడానికి తెలుగు కావాలని, తెలుగు మన కన్నతల్లి వంటిదని తెలుగు మన మాతృ భాష అని, ఇంగ్లీష్ ఇంటి భాష అని, తెలుగు భాష మన నరనరాల్లో ఇమిడి ఉందని అభిప్రాయపడ్డారు. అటువంటి మన తెలుగు భాషను పరిరక్షించుకోవాలని కాంక్షించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖా మంత్రి కురసాల కన్నబాబు, రాష్ట్ర టూరిజం, సంస్కృతిక మరియు యువజన శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా దేవస్థానం ఈవో వి.త్రినాధరావు, చైర్మెన్ ఐ.వి.రోహిత్, ఏసి రమేష్ బాబు, ఏఈవో ప్రసాద్, పిఆర్వో కొండలరావుల ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర స్వామివారికి వేదపండితులు, అర్చకులు, పురోహితులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. తదనంతరం శ్రీ స్వరూపానందేంద్ర స్వామి వీరవేంకటేశ్వర స్వామి వార్ని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం శ్రీ స్వరూపానందేంద్ర స్వామివార్కి వేద పండితులు వేద ఆశీర్వాదములు అందజేయగా ఈవో వి.త్రినాధరావు, చైర్మెన్ ఐ.వి.రోహిత్ శ్రీ స్వామివారి శేష వస్త్రమును, ప్రసాదమును, స్వామివారి జాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డిఎస్పీ శ్రీనివాసరావు, స్ధానిక ఎస్సై మురళీమోహన్, ఆర్టై భాస్కర ప్రసాద్, దేవస్థానం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి పనిచేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ వి వినయ్ చంద్

విశాఖపట్నం: కష్టపడి బాగా పని చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ పేర్కొన్నారు. కారుణ్య నియామక పత్రాలు అభ్యర్థులకు శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఆయా శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులలో కారుణ్య నియామకాలు ద్వారా పూరించినట్లు తెలిపారు. 9 మంది విఆర్ఓలు, 9 మంది ఆఫీస్ సబార్డినేట్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఇన్ చార్జ్ మరియు డిఆర్ఓ ఎం శ్రీదేవి, కలెక్టర్ కార్యాలయ పరిపాలనాధికారి ఎ. శ్రీనివాసరావు, జి సెక్షన్ పర్యవేక్షకులు రత్నం పాల్గొన్నారు.



# వై.యస్.ఆర్. నవశకం సర్వేలో ఎంపిడిఓ, మున్సిపల్ అధికారులదే బాధ్యత

- నిర్లక్ష్యం వహించి జిల్లాకు చెడ్డ పేరు తీసుకురావద్దు - సర్వే డేటా ప్రతీ రోజు కంప్యూటర్‌లో నమోదు చేయాలి
- ఈ నెల 20 నుండే వై.యస్.ఆర్. నవశకం సర్వే ప్రారంభం - ముందుగానే గృహ యజమానులకు సర్వే గూర్చి సమాచారం ఇవ్వాలి
- వైయస్ఆర్ నవశకం శిక్షణా తరగతుల్లో వెల్లడించిన కలెక్టర్ వినయ్ చంద్




విశాఖపట్నం : సర్వే గూర్చి ముందుగానే గృహ యజమానులకు సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ పేర్కొన్నారు. జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్, ఎంపిడిఓలు, మున్సిపల్ అధికారులకు వై.యస్.ఆర్. నవశకం శిక్షణా తరగతుల కార్యక్రమం ఉడా చిల్డ్రన్ ఎరీనాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నవరత్నాల్లో భాగంగా వై.యస్.ఆర్. నవశకం సర్వేలో ఎంపిడిఓ, మున్సిపల్ అధికారులదే పూర్తి బాధ్యతని, ఏ మాత్రం నిర్లక్ష్యం వహించి, జిల్లాకు చెడ్డపేరు తీసుకురావద్దని ఆయన తెలిపారు. వైయస్ఆర్ నవశకం పథకాలకు లబ్దిదారుల ఎంపికను ఈ నెల 20వ తేదీ నుండి గ్రామ/వార్డు వాలంటీర్లు ఇంటింటా సర్వే ప్రారంభించి ప్రతీరోజు డేటా ఎంట్రీ చేయాలని ఎంపిడిఓలు, మున్సపల్ అధికారులను ఆదేశించారు. ప్రతీ ఇంటికీ గ్రామ వాలంటీర్లు వెళ్లి సర్వే చేసి నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన పథకాలలో భాగంగా 4 కార్డులు రైస్ కార్డు, పెన్షన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన తో పాటు 7 రకాల పథకాలకు సంబంధించి వైయస్ఆర్ మత్యకార భరోసా, నేతన్న నేస్తం, 0 వడ్డీ, జగనన్న అమ్మఒడి, టైలర్లు, రజకులు, నాయీబ్రాహ్మణులు, వైయస్ఆర్ కాపు నేస్తం, ఇమామ్, మౌజం, అర్చకులు, పాస్టర్లు లకు సంబంధించి సర్వే చేయువలసి ఉంటుందని చెప్పారు. 18, 19 తేదీలలో వాలంటీర్లకు శిక్షణ ఇవ్వాలని, 20 వ తేదీ నుండి సర్వే ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమం నవంబరు 30 నాటికి పూర్తి చేయాలని, డిశంబరు 2వ తేది నాటికి అనర్హుల జాబితాను తయారు చేసి 8వ తేదిన పూర్తి లబ్దిదారుల జాబితాను సచివాలయాల్లో ప్రదర్శించాలన్నారు. 10 నుండి 14 తేదీలలో గ్రామ సభలను పెట్టి అభ్యంతరాలు స్వీకరించాలని పేర్కొన్నారు. 18, 19 తేదీలలో కార్డుల ప్రింటింగ్ చేసి 20వ తేదీ నుండి కార్డుల పంపిణీ చేయాలన్నారు. ఈ విధంగా డిశంబరు నెలాఖరు లోగా వైయస్ఆర్ నవశకంనకు సంబంధించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. సర్వే ప్రక్రియ పూర్తి అయ్యే వరకు సంబంధిత అధికారులు, వాలంటీర్లకు ఏ విధమైన సెలవులు మంజూరు చేయవద్దని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు.

ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు ప్రభుత్వ పథకాలకు సంబంధించిన గైడ్ లైన్స్ ను పూర్తి అవగాహనతో ఉంటూ ఈ కార్యక్రమాన్ని మోనిటరింగ్ చేయాలన్నారు. ప్రతి ఎంపిడిఓ సచివాలయాల వారీగ సర్వే షెడ్యూల్ పంపాలన్నారు. ఏ విధమైన అపోహాలకు తావుండకూడదని తెలిపారు. మనం చేసిన తప్పుల వలన లబ్దిదారులు నష్టపోకూదని చెప్పారు. జివియంసి కమీషనర్ డా. జి. సృజన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు నవంబరు 20వ తేదీ నుండి డిశంబరు 20వ తేదీనాటికి లబ్దిదారులను ఎంపిక జాబితాను తయారు చేసి కార్డుల పంపిణీకి సిద్దంగా ఉండాలన్నారు. ప్రతి వాలంటీర్ ఏ రోజు చేసిన సర్వే ఆ రోజు డేటాను కంప్యూటర్ లో నమోదు చేయాలని చెప్పారు. డేటా ఎంట్రీలో నర్లక్ష్యం వహించవద్దని తెలిపారు. టెరిటోరియల్ మ్యాపింగ్ సరిగా చేసుకోవాలన్నారు. అనంతరం ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు పథకాల గైడ్ లైన్స్ గూర్చి వివరించారు. ఈ సమావేశంలో ఐటిడిఎ పిఓ డికె బాలాజి, సబ్ కలెక్టర్ వెంకటేష్, శిక్షణ కలెక్టర్ ప్రతిష్ట, డిఆర్డిఎ పిడి విశ్వేశ్వరరావు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఉప సంచాలకులు తనూజ రాణి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి జయప్రకాష్, డిఇఓ లింగేశ్వర రెడ్డి, సర్వశిక్ష అభియాన్ పిఒ మల్లిఖార్జునరావు, తదితరులు పాల్గొన్నారు. శిక్షణకు నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఆర్డిఓలు, మున్సిపల్ అధికారులు, ఎంపిడిఓలు, రిసోర్స్ పర్సన్స్, తదితరులు హాజరైనారు.

# టీమిండియా మరో బిగ్ విక్టరీ

- బంగ్లాదేశ్‌పై సునాయాస విజయం
- మూడోసారి హ్యాట్రిక్..



ఇండోర్: టీమిండియా ప్రత్యర్థి మారినా ఫలితంలో మాత్రం తేడా ఉండటం లేదు. ఐసీసీ టెస్టు చాంపియన్‌షిప్ ఆరంభమైన తర్వాత వెస్టిండీస్, దక్షిణాఫ్రికాలను క్లీన్‌స్వీప్ చేసిన భారత జట్టు.. బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ ఆరంభపు టెస్టులో భారీ విజయం సాధించి శుభారంభం చేసింది. బంగ్లాతో తొలి టెస్టులో టీమిండియా ఇన్నింగ్స్ 130 పరుగుల తేడాతో జయభేరీ మోగించింది. బంగ్లాదేశ్‌ను రెండో ఇన్నింగ్స్‌లో 213 పరుగులకే ఆలౌట్ చేసి భారీ విజయాన్ని అందుకుంది. బంగ్లా ఆటగాళ్లలో ముష్ఫికర్ రహీమ్ (64) మినహా ఎవరూ రాణించలేదు. భారత బౌలర్లు చెలరేగ డంతో బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్‌ను మూడో రోజే ముగించింది. శనివారం ఆటలో భాగంగా 493/6 ఓవర్‌నైట్ స్కోరు వద్ద భారత్ తన ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేసింది. దాంతో బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ ఇన్నింగ్స్‌ను షాద్‌మన్ ఇస్లామ్, ఇమ్రుల్‌లు ఆరంభించారు. వీరిద్దరూ తలో ఆరు పరుగులు చేసి పెవిలియన్ చేరడంతో 16 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అటు తర్వాత కెప్టెన్ మోమినుల్ హక్(7), మహ్మద్ మిథున్(18)లు సైతం నిరాశపరచడంతో బంగ్లా తేరుకోలేకపోయింది. కాగా, ముష్ఫికర్ రహీమ్ ప్రతిఘటించడంతో బంగ్లా గాడిలో పడినట్లు కనిపించింది. ఒకవైపు ముష్ఫికర్ ఆడినా మరొకవైపు వికెట్లు కోల్పోతూ వచ్చింది. ముష్ఫికర్ రహీమ్ తర్వాత లిటాన్ దాస్(35), మెహిదీ హసన్(38)లు మాత్రమే మోస్తరుగా ఆడారు. రహీమ్ 9వ వికెట్‌గా పెవిలియన్ చేరిన కాసేపటికే బంగ్లా కథ ముగిసింది. బంగ్లా ఆఖరి వికెట్‌గా ఎబాదత్ హుస్సేన్ ఔట్ కావడంతో భారత్‌కు భారీ విజయం దక్కింది.

## ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలి




విశాఖపట్నం: వాహనకొనుగోలు దారులు ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని నగర పోలీసు కమిషనర్ ఆర్ కె.మీనా అన్నారు. రానే ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో శనివారం పాతజైల్ రోడ్డులో వుమెన్స్ కళాశాల ఎదురుగా ఫోర్, ఊవీలర్ ఎక్స్ పోను పోలిసు కమిషనర్‌తో పాటు వైసీపీ సమన్వయకర్త మళ్ళ విజ యప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారం భించారు. అనంతరం ఆర్ కె. మీనా మాట్లాడు తూ అన్ని కంపెనీలుకు సంబంధించిన నూతన కార్లు, బైకును ఒకే చోట లభ్యమయ్యే విధంగా ఏర్పాటు చేయడం వాహనదారులకు ఎంతగానో ఉపయోగ కరమన్నారు. నూతన వాహనాలు ఎంత ఉత్సహం అందిస్తాయో, ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే అంతే విధంగా బాధపడాలని, డ్రైవింగ్ చేసే ప్రతి క్కరూ ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని కోరారు. మళ్ళ విజయప్రసాద్ మాట్లాడుతూ నూతన వాహనాలు, మంచి మోడలు ఏర్పాటు చేసి కొనుగోలు దారులకు, ప్రత్యేక ఆఫర్లు, స్పాట్ ఫైనాన్స్ అందిస్తూ ఏర్పాటు చేసిన ఈ ఎక్స్పోను వినియోగించుకోవాలని కోరారు. మంచి వాహనాలు అందుబాటులోకి తీసుకొచ్చి, వినియోగదారులకు లో చోట అన్ని కంపెనీల వాహనాలను ఎక్ఛ్సేంజ్ తో పాటు మంచి ఆఫర్లు అందిస్తున్న నిర్వాహకులను అభినం దించారు. ఈ కార్యక్రమంలో రేస్ ఎంటర్టైన్మెంట్ దాడి రవి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## నిరుద్యోగ సమస్య తీర్చేందుకు ఉద్యోగ మేళా

కాకి నాడః ప్రభుత్వం నూతనంగా నిరుద్యోగ సమస్యను అధిగమించడానికి జిల్లాలో 33వేల ఉద్యోగాలు రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. శనివారం కాకినాడ పి.ఆర్. డిగ్రీ కాలేజ్ ఆవరణంలో వికాస మరియు ద్వారంపూడి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉద్యోగ మేళాలో కలక్టరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టరు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ సిఎమ్ గ్రామ, వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందని ఇంత చక్కని అవకాశం ఎప్పుడు రాలేదన్నారు. పబ్లిక్, ప్రైవేట్ సెక్టార్లులో నైపుణ్యం కల్గిన అర్హులైన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిని ప్రోత్సహించడానికి ఉద్యోగ మేళాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

55 కంపెనీల్లో 3000వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఈ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ జాబ్ మేళాలో పాల్గొన్న కాకినాడ ఎమ్.పి వంగా గీతా విశ్వనాథ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు జాబ్ మేళాల ద్వారా ఉపాధి కల్పించడం మంచి అవకాశమని దీనిని వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వికాస ఏర్పాటు చేసిన దగ్గర నుండి ఇప్పటి వరకు 74వేల మందికి ఉద్యోగాలు కల్పించటం జరిగిందన్నారు. నిరంతరం జాబ్ మేళాలు నిర్వహించి వికాస యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని ప్రభుత్వం తరుపున ఇది చక్కని ఏర్పాటని ఆమె తెలిపారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com